# M.A.L.DGOVERNMENTDEGREECOLLEGE,

**GADWAL,JOGULAMBAGADWALDIST,TELANGANASTATE.**

**AffiliatedtoPalamuruUniversity**

**(Re-AccreditedbyNAACwith'B'grade)**

## DEPARTMENT OF HISTORY



**Jignas Student Study project:- GADWAL SAMSTHANAM**

| S.NO | STUDENTNAME | PhoneNo:- | CLASS | YEAR |
|---|---|---|---|---|
| 1 | M.Abhitha | 8466001644 | BAHEP | 1styear |
| 2 | Y.Mahesh | 9398229354 | BAHEP | 3rdyear |
| 3 | B.NaveenKumar | 9381805902 | BAHEP | 1styear |
| 4 | B.P.Prabhakar | 8328594519 | BAHEP | 2ndyear |

**Supervisorby**

**Sir.J.BikyaNaik**

**Sir.B.Pavankumar**

# INDEX


| క్రమ సంఖ్య | విషయ సూచిక | పేజీ నెం. |
|---|---|---|
| 1 | ఉపోద్ఘాతం | 3 |
| 2 | పరిశోధన పద్ధతులు | 4 |
| 3 | చరిత్ర ఆధారాల | 5 |
| 4 | భౌగోళిక ప్రాముఖ్యత- ఉనికి | 9 |
| 5 | రాజకీయ చరిత్ర | 11 |
| 6 | ఆర్థిక వ్యవస్థ | 26 |
| 7 | సాంస్కృతిక- సంప్రదాయాలు ప్రాముఖ్యత | 27 |
| 8 | గద్వాల సంస్థానం లోని సాహిత్యాభివృద్ధి | 31 |
| 9 | సామాజిక - సాంఘిక పరిస్థితులు | 34 |
| 10 | వాస్తు శిల్ప కల- నిర్మాణాలు | 35 |
| 11 | గద్వాలసంస్థానంలోని విద్యాభివృద్ధి - మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల -ప్రస్థానం | 42 |
| 12 | ముగింపు | 46 |
| 13 | ఉపయుక్త గ్రంథాలు | 47 |

# 1.ఉపోద్ఘాతం

గద్వాల సంస్థానాధీశులు పాకనాటి రెడ్లు వీరు అనేక యుద్ధాలు చేసి తమ రాజ్యాన్ని విస్తరింప చేసుకున్నారు పూడూరు ను చాళుక్యులు పాలించారు పల్లవులకు చాళుక్యులకు మధ్య జరిగిన యుద్ధంలో వేద సోమ భూపాలుడు ఒక గదా బల్లెము వాలము బల్లెం అనే ఆయుధాలను ప్రయోగించాడు అందుకే ఆయన నిర్మించిన కోటకు గదా + వాల గద్వాల అని పేరు పెట్టారు జోగులాంబ గద్వాల్ జిల్లా తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలో 1 ఇది గద్వాల పరిపాలన కేంద్రంగా 2016 అక్టోబర్ 11న అవతరించింది.దేశంలోని అష్టాదశ శక్తి పీఠాల్లో ఒక్కటైన 5వ శక్తి పీఠం శ్రీ జోగులాంబ అమ్మవారి పేరును గద్వాల పేరు కలిపి జోగులాంబ గద్వాల జిల్లా గా నామకరణం చేశారు.

విద్వగద్వాల విద్వత్ గద్వాల అని పేరు గాంచిన గద్వాల సంస్థానం కృష్ణా ,తుంగభద్ర నదుల సంగమ స్థలానికి పశ్చిమాన గల సారవంతమైన నేల నడిగడ్డ గా పిలవబడే ఈ అంతర్వేదిలో 1200 చదరపు కిలోమీటర్లు విస్తరించి ఉండేది అప్పటి హైదరాబాదు రాష్ట్రంలోని ఇతర సంస్థానం లో కెల్లా ప్రత్యేక ప్రతిపత్తి కలిగినట్లు అనేక ఆధారాలు ఉన్నాయి. దీనికే కేశవ నగరం అనే పేరు కూడా ఉండేది. సోమనాద్రి అనే పెద్ద సోమ భూపాలుడు గద్వాల సంస్థానానికి గొప్ప ఘనకీర్తి తెచ్చాడు గద్వాల నడిబొడ్డున కోటను నిర్మించాడు తెలంగాణ రాష్ట్రంలోని కోట అన్నింటిలోనూ ప్రసిద్ధి చెందింది గోడలను మట్టితో కట్టినప్పటికీ పునాదులను మాత్రం పెద్దరాళ్లతో పొందికగా అత్యద్భుతంగా పటిష్టవంతంగా నిర్మించారు.

గద్వాల సంస్థానాధీశులు పాకనాటి రెడ్లు వీరిది గోత్రం వంశం ముష్టిపల్లి మీరు సంప్రదాయం వైష్ణవం చెన్నకేశ్వరస్వామి వారి కుల దైవం గద్వాల సంస్థాన మూల పురుషుడైన బుద్ధారెడ్డి కాకతీయ ప్రతాపరుద్రుని కాలంలో రాయచూరు అలంపూరు మొదలగు ఏడు సీమల కేంద్రంగా పరిపాలించడం జరిగింది.

# 2.పరిశోధన పద్ధతులు

1. అధ్యాపకులు విద్యార్థులకు కావలసిన సలహాలు సూచనలు అందించడం జరిగింది.
2. అధ్యాపకుల సమక్షంలోనే గద్వాల్ సంస్థానం పరిశోధన అంశాన్ని ఎన్నుకోవడం జరిగింది.
3. ఎంచుకున్న పరిశోధన అంశాన్ని రాజకీయ, సామాజిక, ఆర్థిక, సంస్కృతిక అని అనేక భాగాలుగా విభజించుకొని ఏ విధంగా సేకరించుకోవాలో నిర్ధారించుకోవడం జరిగింది.
4. గద్వాల్ ప్రాంతంలో ఉన్న పెద్దలను రచయితలను స్థానిక సమాచారాన్ని ప్రశ్నించి వారితో పూర్తి సమాచారాన్ని విద్యార్థులు సేకరించడం జరిగింది.
5. విద్యార్థులు వారి వారి స్థానికత ప్రాంతాల్లో అనేక రకాల వ్యక్తులను సంప్రదించి స్థానిక సంస్కృతిక సంప్రదాయ విషయాలను సేకరించడం జరిగింది.
6. గద్వాల ప్రాంతం రాజకీయ సమాచారం కొరకు జిల్లాలోని గ్రంథాలయమును మరియు కళాశాల గ్రంథాలయము ను సందర్శించి సేకరించడం జరిగింది.
7. విద్యార్థులు అనేక పురాతన కట్టడాలకు తమ బృందంతో క్షేత్రస్థాయి పర్యటించి అధ్యాపకుల సలహాతో ఆ ప్రాంతం యొక్క ప్రాముఖ్యతను ,విశిష్టతను సమగ్రంగా అధ్యయనం చేయడం జరిగింది.
8. విద్యార్థులు ఈ ప్రాజెక్టప ఉపయోగించి ఈ ప్రాజెక్టును రూపొందించడం జరిగింది.

# 3. చరిత్రక ఆధారాలు

గద్వాల సంస్థానం చరిత్ర తెలుసుకోవడానికి ప్రధానంగా ఉపకరించే ఆధారాలు 2 రకాలు అవి

1 .పురావస్తు ఆధారాలు

2 .లిఖిత ఆధారాలు

వీటిని ఆధారంగా గద్వాల సంస్థానం నాటి రాజకీయ ,సామాజిక ,ఆర్థిక సాంస్కృతిక ప్రాముఖ్యత లభ్యమవుతోంది గద్వాల సంస్థానం ప్రధానంగా హైదరాబాద్ రాష్ట్రంలో దక్షిణ ప్రాంతంలో కృష్ణ తుంగభద్ర నదుల సంగమ స్థలానికి పశ్చిమాన గల సారవంతమైన నేల నడిగడ్డ గా పిలవబడే ఈ గద్వాల సంస్థానం ప్రత్యేక స్థానం కలిగి ఉంది

## పురావస్తు ఆధారాలు

**గద్వాల సంస్థానం శాసనాలు:**-పురావస్తు ఆధారాలలో శాసనాధారాలు కీలకమైనవి శాసనాలను అధ్యయనం చేయు శాస్త్రాన్ని ఏపీ గ్రఫీ అని అంటారు గద్వాలలో దాదాపు 60 పైగా శాసనాలు ఉన్నాయి అందులో అలంపూర్ పూడూరు పల్లెపాడు చెన్నిపాడు మొదలైన ప్రాంతాల్లో 56 శాసనాలు లభిస్తున్నాయి వీటిని సమీక్షించడం ద్వారా ఆనాటి రాజుల పరిపాలన దానధర్మాలు ప్రజా జీవన విధానం సంస్కృతి సంప్రదాయాలు భాష విశేషాలు తెలుస్తాయి గద్వాల సంస్థానం నాటి శాసనాలు అవి

- విక్రమాదిత్య సత్యశ్రము నీ ఆముదాల పాడు తామ్ర శాసనం
- వినయదిత్యుని పల్లెపాడు తామ్ర శాసనం
- విజయాదిత్యుని అలంపురం శాసనం
- అలంపురం శాసనం
- ధ్రువ మహారాజు అలంపూర్ శాసనం
- గద్వాల

మొదలైన శాసనాలు గద్వాల సంస్థానం నాటి రాజకీయ సామాజిక ఆర్థిక సాంస్కృతిక సంప్రదాయాలను గురించి తెలుపుతున్నాయి

**గద్వాల సంస్థానంలోని నాణేలు:-**పురావస్తు ఆధారాలలో నాణేలు ముఖ్యమైన ఆధారాలు. నాణేలు అధ్యయనం చేయు శాస్త్రాన్ని న్యూమిస్మాటిక్స్ ద్వారా అధ్యయనం చేస్తారు. పూర్వం మానవుడి యొక్క నిత్యావసరాలను మానవుడు వస్తు మార్పిడి పద్ధతి ద్వారా తర్వాత నాణేల ద్వారా మారకం జరిగేది. నిజాం ప్రభువు 1858 వరకు మొగల్ చక్రవర్తుల పేరుతో ముద్రించిన నాణేలను చలామణి చేశాడు ఆ తర్వాత అసఫ్ జా అనే పేరుతో ముద్రణ సాగింది నిజాం ప్రభువు హాలీ సిక్క అను పేరుగల నాణేలు ముద్రించాడు. ప్రధాన ముద్రణాలయాన్ని నిజాం నవాబులు హైదరాబాదులో నెలకొల్ప గా దాన్ని ప్రాంతీయ ముద్రణాలయాన్ని గద్వాల సంస్థానంలో నెలకొల్పారు. 1901 1924 మధ్య సంస్థానాన్ని పరిపాలించిన రాజా సీతారాం భూపాల్ పరిపాలన కాలంలో ఈ ప్రాంతం కొనసాగింది 50 పైసలు 25 పైసలు 10 అది పైసలు ముద్రణ చేపట్టారు వీటిని వెండి,రాగి, కంచు లోహాలతో నాణేలు తయారీ జరిగింది. ఈ నాణేలు పై ఒకవైపు చార్మినార్ బొమ్మ తో పాటు పర్షియన్ భాషలో నిజం అని మరొకవైపు విలువలను తెలిపే సంఖ్యను ముద్రించారు.

- మొదటి ప్రపంచ యుద్ధానంతరం లోహాల లభ్యతలో తీవ్ర కొరత ఏర్పడింది అదే సమయంలో యుద్ధం బ్రిటిష్ ప్రభుత్వానికి నిజాం ప్రభుత్వం మద్దతుగా నిలిచి తన సేనలను పంపించింది ఇందుకు నజరానాగా బ్రిటిష్ ప్రభుత్వం నిజాం ప్రభువుకు 1918 నుంచి కాగితపు కరెన్సీని ముద్రించే అధికారం అవకాశం కల్పించింది దీనితో నిజాం రాజ్యంలో క్రమంగా నాణేల వాడకం తగ్గి గద్వాల సంస్థానం లోని ప్రాంతీయ ముద్రణాలయం మూతపడింది.
- గద్వాల్ సంస్థానం ప్రత్యేకత అత్యంత కట్టుదిట్టమైన ఏర్పాటు సిద్ధమైన సైన్యం పహారా మధ్య సహజంగా కరెన్సీ ముద్రణ సాగుతుంది మరి ఇలాంటి ఏర్పాట్లను గద్వాల సంస్థానం ఆ రోజుల్లో చేయగలిగింది అంటే ఇది నిజంగా గర్వించాల్సిన విషయం అదే సమయంలో గద్వాల సంస్థానం నిజం ప్రభుత్వంలో ఉన్న పలుకుబడిని ప్రాముఖ్యత నిరూపిస్తున్నది. నిజం సామ్రాజ్యంలో 14 సంస్థానాలు ఉండగా ఏ సంస్థానానికి దక్కని ఈ అరుదైన కీర్తిని గనతను గద్వాల సంస్థానం సొంతం చేసుకున్నది.

**కట్టడాలు** :-పురావస్తు ఆధారాలలో కట్టడాలు చారిత్రక రాజకీయ సామాజిక సంస్కృతి సాంప్రదాయాల ప్రతీకలుగా మార్గదర్శకాలు ప్రస్తుతం నిలుస్తున్నాయి. వాటిలో గద్వాల సంస్థాన పాలకులు నిర్మించినటువంటి ప్రముఖ కట్టడాలు చారిత్రక సాక్ష్యాలు గా నిలుస్తున్నాయి.

1. గద్వాల కోట
1. చెన్నకేశవ స్వామి ఆలయం
2. బీచుపల్లి కృష్ణ నదీ ప్రాంతంలోని నిజం కొండ కోట
3. సంఘాల తాండ్ర పార్టీ చెరువులు నిర్మాణాలు
4. కోడూరు కోట
5. ఆంజనేయస్వామి దేవాలయం
6. సంతాన వేణుగోపాల స్వామి ఆలయం
7. లింగమ్మ బావి
8. చుక్కమ్మ బావి

మొదలైన కట్టడాలు గద్వాల సంస్థానం నాటి ప్రాముఖ్యతను తెలుపుతాయి వీటి ద్వారా గద్వాల సంస్థాన పాలకులు చేసినటువంటి ప్రజారంజక పాలన అనేది మనకు తెలుస్తుంది వీటిద్వారా ప్రజలకు సామాజిక నిత్యావసరాల కోసం దుర్గాలను, బావులను, చెరువులను స్థానికంగా సంస్కృతిని కాపాడేందుకు ఆలయాలను మరెన్నో అద్భుత పుణ్యక్షేత్రం నిర్మించడం జరిగింది.

# సాహిత్య ఆధారాలు:-

గద్వాల సంస్థానం పాలకులు కవులను పోషించారు మాఘ మాసంలో కవి గాయకులకు సన్మానం చేసే సంప్రదాయం పేద భూపాలుడు ప్రారంభించాడు సోమ భూపాల ఆ స్థానంలో హరి బట్టు, కోటికలపూడి వీర రాఘువ, కనడం పెద్దన సోమయాజి మొదలైన కవులు ఉండేవారు. ప్రముఖ కవుల రచనలు అవి

1. కానాదం పెద్దన సోమయాజి -భద్ర పరిణయం ముకుంద విలాసం బాలకాండ
2. కిరీటి వెంకటాచార్యులు- బావ శతకం ఝుంఝూమారుతం శృంగార హరి హైగ్రీవ దండకం
3. కామ సముద్ర అప్పలాచార్యులు -కృష్ణ లీలా తరంగిణి కిష్కింద కాండ
4. కర్ణ మడక అనంతాచార్యులు -ఆంధ్ర శబ్ద చింతామణి మదన విజయ బాణం
5. కొత్తపల్లి రామచంద్ర చార్యులు -అయోధ్య కాండ
6. గార్గేయపురం సుబ్బ శాస్త్రి -రామాయణంలో అరణ్య కాండం
7. పుల్లగుమ్మి వెంకటాచార్యులు -ఆదిలక్ష్మి కరుణాపురం
8. పురాణం దీక్షిత్ చార్యులు -కేశవ సుప్రభాతం
9. ఆదిపూడి ప్రభాకర కవి- పౌండరీక ప్రబంధం
10. గాడేపల్లి వీర రాఘువ శాస్త్రి - శ్రీ రాణి సత్య వరలక్ష్మి రామాయణం త్రిపురాంతకం స్థల మహత్యం
11. పెద్దమందడి వెంకట కృష్ణ కవి - భక్తి విజయం మారుతీ విలాసం గద్వాల సంస్థాన చరిత్ర
12. శ్రీరామ నరసింహమూర్తి కవులు - నిరుపమాన దీక్ష దీక్ష శ్రీమద్ భాగవతం

మొదలైన ప్రముఖ కవులు సాహిత్యవేత్తలు అపర మేధావులు వివిధ శాస్త్ర సాహిత్యం వారికి గద్వాల సంస్థానంలోని మంత్రిమండలి సమక్షంలో కవిసమ్మేళనాలు పాండిత్యం వేదికలు సాహిత్య కళా పోటీలు మొదలైన కార్యక్రమాల ద్వారా గద్వాల సంస్థాన పాలకులు కవులను పోషించారు.

# 4.భౌగోళిక ప్రాముఖ్యత- ఉనికి

విద్యగద్వాల విద్వత్ గద్వాల అని పేరు గాంచిన గద్వాల సంస్థానం కృష్ణా ,తుంగభద్ర నదుల సంగమ స్థలానికి పశ్చిమాన గల సారవంతమైన నేల నడిగడ్డ గా పిలవబడే ఈ అంతర్వేదిలో 1200 చదరపు కిలోమీటర్లు విస్తరించి ఉండేది అప్పటి హైదరాబాదు రాష్ట్రంలోని ఇతర సంస్థానం లో కెల్లా ప్రత్యేక ప్రతిపత్తి కలిగినట్లు అనేక ఆధారాలు ఉన్నాయి. దీనికే కేశవ నగరం అనే పేరు కూడా ఉండేది. సోమనాద్రి అనే పెద్ద సోమ భూపాలుడు గద్వాల సంస్థానానికి గొప్ప ఘనకీర్తి తెచ్చాడు గద్వాల నడిబొడ్డున కోటను నిర్మించాడు తెలంగాణ రాష్ట్రంలోని కోట అన్నింటిలోనూ ప్రసిద్ధి చెందింది గోడలను మట్టితో కట్టినప్పటికీ పునాదులను మాత్రం పెద్దరాళ్లతో పొందికగా అత్యద్భుతంగా పటిష్టవంతంగా నిర్మించారు.

పూర్వం పూడూరు ప్రాంత పరిసరాల్లో చాళుక్యులకు పల్లవులకు జరిగిన యుద్ధంలో పెద్ద సోమ భూపాలుడు ఒక గదా,వాలము (బల్లెం) అనే ఆయుధాలను ప్రయోగించి విజయం సాధించాడు అందుకే ఆయన కోటకు గదా+వాలము=గద్వాల అని పేరు పెట్టారు జోగులాంబ గద్వాల్ జిల్లా తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలో 1 ఇది గద్వాల పరిపాలన కేంద్రంగా 2016 అక్టోబర్ 11న అవతరించింది.దేశంలోని అష్టాదశ శక్తి పీఠాల్లో ఒక్కటైన 5వ శక్తి పీఠం శ్రీ జోగులాంబ అమ్మవారి పేరును గద్వాల పేరు కలిపి జోగులాంబ గద్వాల జిల్లా గా నామకరణం చేశారు




జోగులాంబ గద్వాల జిల్లా సముద్ర మట్టానికి 1068 అడుగుల ఎత్తులో ఉన్నది ఈ జిల్లా 15 '55-16'33 ఉత్తర అక్షాంశాలు, 77'48-78'24 తూర్పు రేఖాంశాల మధ్య విస్తరించి ఉంది ఈ జిల్లాకు వాయువ్యదిశలో నారాయణపేట జిల్లా ఉత్తర దిక్కున మహబూబ్నగర్ జిల్లా తూర్పు దిక్కున వనపర్తి జిల్లా దక్షిణ దిక్కున ఆంధ్రప్రదేశ్లోని కర్నూలు జిల్లా రాయచూరు జిల్లా సరిహద్దులుగా ఉన్నాయి

గద్వాల్ సంస్థానం భౌగోళికంగా దాదాపుగా 103 గ్రామాలు, 26 జాగీర్లు ఉండేవారు ఒక గ్రామం కింద మజ్జిగ ( సంబంధిత ) గ్రామాలు కూడా ఉండేదవి. 53 గ్రామాలను సంస్థానానికి సంబంధించిన తెలుగు గ్రామాలు ఉన్నాయి ఇటీవల పరిపాలన సౌలభ్యం కోసం గద్వాల తాలూకా 50 గ్రామాలను భాషాప్రయుక్త రాష్ట్ర విభజన కాలంలో అలంపూర్ తాలూకా లో చేర్చి ఆ గ్రామ సంఖ్యను సరిసమానంగా చేశారు

గద్వాల సంస్థానం లోని సహజసిద్ధమైనటువంటి భూములు ఎర్ర నేలలు ,ఇసుక నేలలు, నల్లరేగడి వంటి వివిధ రకాల మృతికల ద్వారా సమర్థవంతమైన భూ స్వరూపాన్ని కలిగి ఉండి వాతావరణానికి అనుగుణంగా పంటలు అద్భుతంగా పండించేవారు.

# 5.రాజకీయ చరిత్ర

గద్వాల సంస్థానం ప్రాచీన చరిత్ర ఆరు వందల సంవత్సరాల నుంచి అంటే కాకతీయుల కాలం నుంచి తెలుసుకోవడానికి అవకాశం ఉంది పూర్వం ఈ సంస్థానం రాయచూరు జిల్లా లో ఉండేది సంస్థాన పూర్వ చరిత్ర పరిశీలిస్తే విజయనగర రాజుల కాలం క్రీస్తుశకం 1562 తల్లికోట యుద్ధం అనంతరం ఈ ప్రాంతం బీజాపూర్ బహుమనీ సుల్తానుల వశమైంది బహుమనీ సుల్తానుల అనంతరం  ఔరంగజేబు కాలంలో మొఘల్ చక్రవర్తుల పాలనలోకి వచ్చింది.

మొగల్ రాజుల క్షీణ దశలో దక్కన్ సుబేదారులు నిజాంకు సామంత రాజ్యంగా మారింది.అనంతరం బ్రిటీష్ సైనిక వ్యయాన్ని నిమిత్తం నిజాం ప్రభువు క్రీస్తుశకం 1853లో రాయచూర్ ప్రాంతాన్ని ఈస్టిండియా కంపెనీ వారికి స్వాధీన పరిచాడు ఆనాడు ఈస్టిండియా కంపెనీ వారు నియమించిన కమిషనర్ అధికారంలో మూడు సంవత్సరాల ఈ ప్రాంతం పరిపాలించ బడింది అనంతరం క్రీస్తుశకం 1857 నుండి 58 నాటి సిపాయిల తిరుగుబాటు సందర్భంలో నిజం చేసిన తోడ్పాటు కు గను బ్రిటిష్ వారు సంతోషించి రాయచూరు ప్రాంతాన్ని అనంతరం నిజాం ప్రభువుకు భారత ప్రభుత్వానికి జరిగిన ఒడంబడిక ప్రకారం గద్వాల సంస్థానం హైదరాబాదులో ఒక భాగమై క్రీస్తుశకం 1958 వరకు స్వతంత్రంగా ఉండి అనంతరం గద్వాల సంస్థానం స్వాతంత్రప్రతిపత్తి కోల్పోయి అన్ని సంస్థానాల తోపాటు ఇది కూడా విలీనమైంది ప్రస్తుతం 2014 జూన్ 2 నుంచి తెలంగాణ రాష్ట్రంలో ఉంది.

గద్వాల సంస్థానాధీశులు పాకనాటి రెడ్లు వీరిది విటమిన్ల గోత్రం ముష్టిపల్లి వంశం వీరి సంప్రదాయం వైష్ణవం చెన్నకేశవ స్వామి వీరి కుల దైవం

చరిత్రను పరిశీలిస్తే కాకతీయుల కాలంలోనే ఈ ప్రాంతాన్ని పాలించిన పాలకుల ఒకరికి కృష్ణా తుంగభద్ర నదుల మధ్య ఉన్న కొన్ని సీమ లపై నాడ గౌడ అను అధికారం లభించినట్లు తెలుస్తుంది. అనంతరం విజయనగర రాజుల కాలంలో గద్వాల రాజులు పూర్వం సామంతులుగా ఉండడంతో బిజాపూర్ సుల్తానుల కాలంలో నాడ గౌడ లేదా సర్ నాడా గౌడ అను అధికారాలువచ్చి గద్వాల రాజులు కర్నూలు నవాబు నుంచి తీసుకోవడం జరిగింది. క్రీస్తుశకం 1290 ప్రాంతంలో మాన్వి, హోసన్న గళ్ళు, రాయచూరు ,ఐజ ,అలంపూర్ , ఆదోని, బినదోని అను 7 సీమల మీద గ।ద్వాల వారి పూర్వీకుల్లో బుద్ధారెడ్డి కి నాడు గౌడ రకం కాకతీయ రాజుల నుండి సంక్రమించినట్లు తెలుస్తోంది వీరిపాలన క్రీస్తుశకం 1686-87 ప్రాంతంలో బనగానపల్లి సిరివెళ్ల టు నంద్యాల సిరుగుప్ప సిద్ధాపురం బండి ఆత్మకూరు అహోబిలం వరకు తమ సామ్రాజ్యాన్ని విస్తరింపజేశాడు కర్నూలు ప్రాంతాన్ని కూడా గద్వాల్ లో ఉంచారు.


క్రీస్తుశకం 1650 ప్రాంతాలలో ముష్టిపల్లి వీరారెడ్డి అనే సమర్ధుడు ఐజ ధరూర్ మొదలైన ప్రాంతాలకు నాడే గౌడ్ గా ఉండేవాడు వీరా రెడ్డి కి పుత్రసంతానం లేదు పైగా ఒకే ఒక్క కూతురు ఆమె బక్కమాంబ అందుచేత అల్లుడు పెద్దరెడ్డి ని ఇల్లరికం తెచ్చుకున్నాడు వీరారెడ్డి అనంతరం పెద్దరెడ్డి సంస్థాన పాలకుడు అయ్యాడు. ఇతని సమయంలో మరికొన్ని పరగణాలు ఏలుబడిలోకి వచ్చాయి పెద్ద రెడ్డి కి ఇద్దరు కొడుకులు పెద్దవాడి పేరు ఆనందగిరి రెండో కొడుకు సోమన్నగిరి ఇతడిసే సోమనాద్రి లేదా పెద్ద సోమ భూపాలుడు గా పేరు గడించాడు.

## రాజులు పరిపాలించిన కాలం వివరాలు

| క్రమ సంఖ్య | రాజు పేరు | పరిపాలించిన కాలం | మొత్తం సంవత్సరంలో |
|---|---|---|---|
| 1 | రాజా పెద్ద సోము భూపాలుడు -1 (నల్ల సోమనాద్రి) | 1663-1712 | 49 |
| 2 | కల్లా వెంకన్న ( నమ్మిన బంటు) | 1712-1719 | 7 |
| 3 | రమణయ్య ( నమ్మిన బంటు) | 1719-1723 | 4 |
| 4 | రాణి అమ్మకుమ్మ (నల్ల సోమనాద్రి భార్య-1) | 1723-1724 | 1 |
| 5 | రాణి లింగమ్మ (నల్ల సోమనాద్రి భార్య-2) | 1724-1738 | 13 |
| 6 | రాజా తిరుమలరావు-1 ( పెద్ద సమస్య భూపాలుడు లింగమయ్య మొదటి కొడుకు) | 1738-1742 | 3 |
| 7 | రాణి మంగమ్మ ( తిరుమల రావు భార్య-1) | 1742-1743 | 2 |

| | | | |
|---|---|---|---|
| 8 | రాణి చుక్కమ్మ<br>( తిరుమల రావు భార్య- 2) | 1743-1747 | 4 |
| 9 | రాజారామ భూపాలరావు-1<br>( పెద్ద సోము భూపాలుడు కే లింగమ్మ రెండవ కుమారుడు బోరవెల్లి దత్త కుమారుడు) | 1748-1761 | 15 |
| 10 | రాజా సోమ భూపాల్-2<br>( రాణి చెప్పమ్మ కుమారుడు | 1762-1793 | 31 |
| 11 | రాజా రామ భూపాలుడు-2 | 1794-1807 | 13 |
| 12 | రాజా సీతారాం భూపాలుడు-1 ( రాజా రామ్ భూపాల్ అల్లుడు) | 1807-1840 | 33 |
| 13 | రాణి లింగమ్మ-2<br>( సీతారాం భూపాల్ రెడ్డి మొదటి భార్య) | 1840-1841 | 2 |
| 14 | రాజా సోమ భూపాలుడు"-2<br>( రాణి లింగమ్మ దత్తపుత్రుడు) | 1841 | 1 |
| 15 | రాణి వెంకటం లక్ష్మమ్మ<br>(సీతారామ భూపాలుని భార్య-3) | 1841-1865 | 25 |
| 16 | రాజా రామ భూపాల్-2<br>( రాణి వెంకట లక్ష్మమ్మ దత్తపుత్రుడు) | 1865-1901 | 36 |
| 17 | రాజా సీతారామ భూపాలుడు-3.<br>( రాజా రామ్ భూపాల్ అని దత్తత పుత్రుడు) | 1901-1924 | 23 |
| 18 | మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ<br>( రాజా సీతారాం భూపాల్ భార్య) | 1924-1949 | 25 |
| 19 | రాజా కృష్ణ రామ్ గోపాల్<br>( రాణి ఆదిలక్ష్మి దేవి దేవ మొగుడు మనవడు) | 1949-1953 | 4 |

## 1.పెద్ద సోమ భూపాలుడు 1623-1712



రాజా పెద్ద భూపాలుడు పెద్దారెడ్డి, బక్కమాంబ కు పెద్ద భూపాలుడు జన్మించాడు. ఇతడికి నల్ల సోమనాద్రి అని కూడా మరొక పేరు కలదు. సోమనాద్రి మహారాజు ఆరడుగుల ఎత్తు గల గంభీర తేజస్సుతో నిత్యం యుద్ధవిద్యలయిన కర్రసాము, కత్తిసాము వంటివి చేయడం వలన కండలు తిరిగిన దీర్ఘ బాహువులు కలిగి ఆప్తులకు గంభీరంగా శత్రువులకు ప్రళయరుద్రుడిల సింహస్వప్నం వలే ఉండేవాడు. అతని ప్రత్యేకత ఒక ఆకర్షనీయమైన తెల్లని గుర్రంపై స్వారీ చేస్తూ ప్రతి యుద్ధంలో అజేయుడు గా నిలిచే వాడు శోభనాద్రి గద్వాల సంస్థానానికి అధిపతి అయిన అనంతరం తనను పెంచిన పెద్ద చేసిన బక్కమ్మ పేరు మీద ఐజ లో ఒక దిగుడు బావి తవ్వించి ప్రజలకు మంచినీటి వసతిని ఏర్పరచాడు. క్రీస్తుశకం 1688-97 మధ్య ఐజ ప్రాంతంలో గెలిచి అక్కడ ఒక కోటను నిర్మించాడు.

## గద్వాల కోట నిర్మాణం ప్రాముఖ్యత:-

**కథ**

ఇతని తల్లి పేరు బక్కమ్మ. ఈమె గద్వాలకు దగ్గరలో ఉన్న పూడూరు గ్రామానికి చెందిన రెడ్డి కూతురు. సోమనాద్రి పూడూరును తన రాజధానిగా చేసుకుని కొంత కాలం పరిపాలించాడు. నేటి గద్వాల ఆ కాలంలో అరణ్య ప్రాంతంగా ఉండేది. సోమనాద్రి వేటకై ఈ ప్రాంతంలో సంచరిస్తూ ఉండగా కృష్ణా, తుంగభద్ర నదుల మధ్యగల ఈ నడిగడ్డలో నీటి వనరులు పుష్కలంగా ఉన్నాయని తెలుసుకుని గద్వాలను తన రాజధానికి అనుకూలంగా ఉంటుందని ఈ ప్రాంతంలో కోట నిర్మాణం చేపట్టాడు.

సోమనాద్రికి ప్రారంభంలోనే ఒక సమస్య ఎదురైంది. నిజాం నాసిరుద్దెలాకు అప్పటి గద్వాల సమీపంలో ఉన్న ఉప్పేరు కోట అధిపతి సయ్యద్ దావూద్ మియా బంధువు అతడు "గద్వాల స్థలం నాది, నీవు కోట నిర్మించేందుకు అనుమతి ఇవ్వను" అని ఆక్షేపించాడు.

కార్యసాధకుడు సోమనాద్రి సమయస్ఫూర్తితో "కోటను నిర్మించడానికి అనుమతివ్వండి, మీకు కప్పం చెల్లిస్తానని" సయ్యద్ కు చెప్పాడు. అందుకు సయ్యద్ అంగీకరించి కోట నిర్మాణం చేసుకొమ్మని అనుమతి ఇచ్చాడు. తిరిగి సోమనాద్రి కోట నిర్మాణం ప్రారంభించి పూర్తి చేశాడు. మొదట రాజధానిగా ఉన్న పూడూరు నుంచి గద్వాలకు రాజధానిని మార్చుకుని వైభవంగా పరిపాలన ప్రారంభించాడు. కానీ ఉప్పేరు నవాబుకు సోమనాద్రి కప్పం చెల్లించకపోవడంతో ఉప్పేరు నవాబు గద్వాలపై యుద్ధం ప్రకటించాడు. ఆ యుద్ధం ఆరగిద్ద అనే గ్రామం వద్ద జరగగా సోమనాద్రి విజయం సాధించాడు. ఈ యుద్ధంలో రాయచూరు నవాబు ఉప్పేరు నవాబుకు సాయం చేశాడు. కానీ సోమనాద్రి శౌర్యానికి రాయచూరు నవాబు పారిపోయాడు. సయ్యద్ సోమనాద్రిని శరణు వేడి తన రాజ్య చిహ్నమైన పచ్చజెండా, నగరా, ఏనుగును సమర్పించుకుని ప్రాణాలు రక్షించుకున్నాడు.మరుసటి రోజు ఉదయం నిద్రలేచి గద్వాల వైపు చూడగా సోమనాద్రికోటలో తన రాజ్య చిహ్నమైన పచ్చజెండా చూసి తీవ్రంగా కుమిలిపోయాడు. ఎలాగైనా సోమనాద్రిని దెబ్బతీయాలనే ఉద్దేశంతో నిజాం నవాబు వద్దకు బయలుదేరాడు. తనకు జరిగిన అవమానాన్ని నిజాంకు వివరించి ఎలాగైనా సోమనాద్రి పై పగ తీర్చుకోవడానికి సహకరించాలని కోరాడు. సోమనాద్రిపై యుద్ధం వద్దని నిజాం ప్రభువు ఎంత చెప్పినప్పటికీ ఉప్పేరు నవాబు పట్టు వీడలేదు. దాంతో చివరి నిమిషంలో సోమనాద్రిపై యుద్ధంలో సహకరించేందుకు నిజాం నవాబు ఒప్పుకున్నాడు.

ఉప్పేరు నవాబు నిజాం సైన్యాన్ని వెంటబెట్టుకుని సోమనాద్రిపై యుద్ధానికి బయలుదేరాడు. ఈ యుద్ధంలో రాయచూరు నవాబు బస జంగ్, ప్రాగటూరు కోట అధిపతి ఇదర్ సాహెబ్, గుత్తికోట అధిపతి, కర్నూల్

నవాబు దావూద్ ఖాన్ ఉప్పేరు నవాబుకు సైనిక సాయం చేశారు. నిజాం సైన్యం నిడుదూరులో స్థావరం ఏర్పాటు చేసుకున్నారు. సోమనాద్రి తన సైన్యాన్ని తీసుకుని కలుగొట్ల అనే గ్రామంలో సైనిక స్థావరాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. తెల్లవారితేనే తుంగభద్ర నదిని దాటి సోమనాద్రి సింహంలా తన సైన్యంతో నిజాం సైన్యంపై విరుచుకుపడ్డాడు. హెరాసరీ యుద్ధంలో చాలా వరకు నిజాం సైన్యం హతమార్చబడింది. ఆ రోజు చీకటి పడడంతో యుద్ధ సమయం ముగిసిందని, సోమనాద్రి తన సైన్యంతో కలుగొట్ల గ్రామంలో ఉన్న తన స్థావరానికి చేరుకున్నాడు. ఇప్పటికీ ఆనాటి యుద్ధ చిహ్నాలు, తాత్కాలిక బురుజులు, మిట్టలు మనకు కనిపిస్తాయి.

నిజాం సైన్యం సోమనాద్రి శౌర్యానికి భయపడి ఎలాగైనా సోమనాద్రిని దెబ్బతీయాలని ఆలోచిస్తుండగా ఒక సర్దార్ సోమనాద్రి బలమంతా అతని తెల్లటి గుర్రంలోనే ఉందని చెప్పాడు. దాంతో ఆ గుర్రాన్ని తీసుకొచ్చిన వారికి జాగీరు ఇస్తానని నిజాం నవాబు ప్రకటించాడు. ఒక సర్దార్ అందుకు స్పందించి తాను తీసుకొస్తానని చెప్పి కళ్లెంను నడుములో బిగించుకుని ఒంటరిగా సోమనాద్రి సైన్యం వద్దకు బయలుదేరాడు. అక్కడ సోమనాద్రి సైన్యం నిద్రలో ఉండగా చడీ చప్పుడుకాకుండా గుర్రానికి తన వద్ద ఉన్న కళ్లెంను బిగించి తెలివిగా అక్కడి నుంచి బయటకు తీసుకొచ్చి నిజాం వద్దకు వెళ్లాడు. ఈ విషయం తెలుసుకున్న నిజాం ఎంతో సంతోషించాడు. ఆ సర్దార్ కి ఒక బంగారు కడియాన్ని సత్కరించి శభాష్ అని మెచ్చుకున్నాడు.

మరుసటి రోజు సోమనాద్రి తెల్లటి గుర్రం కనిపించకపోవడంతో అను ఆందోళన మొదలైంది. ఈ విషయం తెలుసుకున్న సోమనాణ చాలా బాధలో మరో గుర్రాన్ని తెచ్చుకుని యుద్ధానికి బయలుదేరాడు. ఆరోజు ఎలాగోలా యుద్ధాన్ని పూర్తిచేసి రాత్రి స్థావరం చేరుకున్నాడు. తన సైనిక పరివారంలో సమాలోచన చేసి తన గుర్రాన్ని తెల్లవారేలోపు ఎవరైతే తెస్తాలో వారికి ఒక రోజు ఆ గుర్రం ఎంత సంచరిస్తుందో ఆ భూమిని శాశ్వతంగా బహుమతిగా ఇస్తానన్నాడు. గద్వాలకు పది కిలోమీటర్ల దూరంలో బొచ్చెంగన్నపల్లె అనే గ్రామంలో హనుమప్పనాయుడు అనే బోయ సర్దార్ ఉండేవాడు. అతడు తక్షణమే ఆగురాన్ని తీసుకొచ్చేందుకు పూనుకుని ఒక జొన్న చొప్పను మోపుగా కట్టుకుని నిజాం సైన్యం వద్దకు బయలుదేరాడు. ఒక సిపాయి ఆ మోపును చూసి దానిని తనకు కావాలని, అమ్మమని కోరగా రూ.5 ఇవ్వాలని లేదంటే ఇవ్వనని హనుముప్పు సమాధానమిచ్చాడు. అందరూ అర్ధ రూపాయికి ఇస్తుంటే నువ్వేమో రూ. 5 చెబుతున్నావు తనకు అవసరం లేదన్నాడు. ఇలా అందరూ అడగ్గా ఆయన ఎవ్వరికీ అమ్మకుండా సోమనాద్రి గుర్రాన్ని వెతుకుతూ ముందుకుసాగాడు. ఒక ప్రత్యేక స్థలంలో ఆ గుర్రాన్ని గుర్తించాడు. ఆ గుర్రం కూడా హనుమప్పనాయుడిని చూసి సకలించింది.

గుర్రం వద్ద ఉన్న నిజాం సైనికులు హనుమప్పనాయుడిని ఎగా దిగా చూశారు. ఆ సమయంలో గుర్రం సంతోషంతో రిక్కించిన చెవులతో, కాళ్లతో

భూమిని తట్టుతుండగా సైనికులు ఆ చొప్పదండు కోసం ఇలా చేస్తుందేమోనని అనుకున్నారు. సైనికులు ఆ జొన్న మోపును గుర్రానికి ఆహారంగా వేసేందుకు తమకు అమ్మాలని హనుమప్పనాయుడిని కోరారు. అందుకుగాను హనుమప్పనాయుడు ఎవరూ కూడా తనకు కోరిన ధర చెల్లించలేదని, మీరు ఎంతో కొంత ఇచ్చి తీసుకోమన్నాడు. సైనికులు సరేనంటూ కొంత పైకం చెల్లించి, ఆ జొన్నమోపును తీసుకున్నారు. హనుమప్పనాయుడు అక్కడో కొంత సేపు సంచరించి, ఎవరూ లేని సమయంలో ఒక మూలకు వెల్లకిలా పడుకుని, చొప్పను తను కనబడకుండా శరీరంపై కప్పుకున్నాడు. రాత్రి అయ్యాక ఎవరూలేని సమయంలో గుర్రం తన గూటాన్ని ఊడబెరికింది. అది గమనించిన నిజాం సిపాయి గుర్రాన్ని కట్టి వేయాలనే ఉద్దేశంతో గూటంను తీసుకుని ఎక్కడైతే హనుమప్పనాయుడు పడుకుని ఉన్నాడో అతడి అరచేతిపై ఆ గూటాన్ని బలంగా భూమిలోకి దించాడు. ఆ దెబ్బకు ఆ గూటం అతని చేతిని చిల్చుకుని భూమిలోకి వెళ్లింది. హనుమప్పనాయుడు కదలక, మెదలక ఆ బాధను పంటి బిగువున భరిస్తూ అలాగే ఉండిపోయాడు.

అర్ధరాత్రి అయ్యాక నిజాం సైన్యం గాఢ నిద్రలో ఉండడం చూసి మెల్లగా తనపై ఉన్న గడ్డిని ప్రక్కకు తీసి లేచి కూర్చున్నాడు. తన కుడి చేతిపై పడిన గూటంను తీయడానికి వీలు కాలేదు వెంటనే తన రాజును మనస్సులో తలుచుకుని ఎడమచేతితో తన ఒరలో ఉన్న కత్తిని తీసి తన కుడి చేతిని నరుక్కున్నాడు. రక్తసిక్తమైన తన చేతిని తలపాగతో చుట్టుకుని గుర్రమెక్కి అరగంటలో సోమనాద్రి వద్దకు వెళ్లాడు. నిద్రిస్తున్న రాజు గారిని లేపి తన ఎడమ చేతితో సలాము చేయగా రాజుగారు కన్నెర్ర చేశాడు. రాజుగారు కారణం అడుగగా హనుమప్ప తన మొండి చేతిని చూపి జరిగిన విషయాన్ని వివరించి చెప్పాడు. రాజుగారు సంతోషించి అతని స్వామి భక్తికి మెచ్చి కౌగిలించుకుని, ఘనంగా సన్మానించారు. తను ప్రకటించినట్లు గుర్రం ఒక రోజులో ఎంత సంచరించెనో ఆ భూమిని అతనికి బహుమతిగా ఇచ్చాడు.

మరుసటి రోజు సోమభూపాలుడు ఉత్సాహంతో తన గుర్రంపై స్వారీ చేస్తూ నిజాం సైన్యంపైకి వెళ్లాడు. నిజాం సైన్యం ఆయన శౌర్యానికి భయకంపితమైంది. సోమనాద్రి రెట్టింపు ఉత్సాహంతో యుద్ధం చేయగా ప్రాగటూరు, బళ్లారి, ఆదోని నవాబుల సైనికులు చాలా వరకు హతమయ్యారు. సాయంకాలం లోపల కర్నూలు కోట వరకు నిజాం సైన్యాన్ని తరిమికొట్టాడు. అలా తరుముతూ కొంత సైన్యంతో కర్నూలు కోటలోకి ప్రవేశించాడు. నిజాం సైనికులు వెంటనే కోట తలుపులు మూసివేయగా సోమనాద్రి సైనికుల్లో బయట కొంతమంది లోపల కొంతమంది ఉండిపోయారు. గద్వాల సర్దారులకు భయకంపితులయ్యారు లోపల బంధింపబడిన సోమనాద్రిని, సైన్యాన్ని బంధింపజేశారని వెంటనే కోట తలుపులు బద్దలు కొట్టడానికి ప్రయత్నించగా అది వ్యర్థమైంది. లోపల ఉన్న తమ మహారాజు మరణించి ఉంటాడని భావించిన బయట ఉన్న సైనికులు ఆ

వార్తను గద్వాలలో ఉన్న లింగమ్మ మహారాణికి పంపారు. కోపోద్రిక్తురాలైన లింగమ్మ ప్రత్యుత్తరంగా కుంకుమ, పసుపు, గాజులు, పూలు పంపెను. వాటిని చూసిన గద్వాల సైనికులు సిగ్గుపడి.. ఆ వెంటనే క్రోధంతో కర్నూలు కోట తలుపులు పగులగొట్టారు. కోటలోనే ఉన్న సోమనాద్రి రక్తసిక్తమైన బట్టలతో తనకున్న కొంత సైన్యంతో పోరాడుతూ వీరికి కనిపించాడు. అది చూసి ఆశ్చర్యపోయిన సైనికులు తమ రాజుతో కలిసి కర్నూలు సైనికులతో పోరాటం చేసి రాత్రికి స్థావరానికి తిరిగి వచ్చేశారు.

సోమనాద్రి తనకున్న కొంత సైన్యంతోనే రాత్రి వరకు పోరాడి.. మరుసటి రోజు ఇంకేమి చేస్తాడోనని గుత్తి, రాయచూరు నవాబులు యుద్ధం చేసేందుకు విముఖత చూపారు. దాంతో సోమనాద్రితో యుద్ధం చేయలేమని కొంత మంది మంత్రులు నిజాంకు తెలిపారు. మరుసటిరోజు నిజాం ఒక రాయబారిని సోమనాద్రి వద్దకు సంధికి పంపించారు. సోమనాద్రి సంధికి అంగీకరించడంతో యుద్ధ నష్ట పరిహారంగా కర్నూలులోని కొండారెడ్డి బురుజున గోన బుద్ధారెడ్డిచే తయారు చేయబడిన గొప్ప ఫిరంగి అయిన 'ఎల్లమ్మ ఫిరంగిని... రాయచూరు నవాబుల వద్ద ఉన్న '

రామ లక్ష్మణ' అను రెండు ఫిరంగులను సోమనాద్రికి సమర్పించుకున్నారు. కర్నూలు రాజ్యంలోని కొంత భాగాన్ని సోమనాద్రికి ఇచ్చివేశారు. ఈ విధంగా సంధి చేసుకుని విజయోత్సాహంతో సోమభూపాలుడు గద్వాలకు తిరిగొచ్చాడు. మహారాణిగారు గద్వాలకు వచ్చిన నలసోమభూపాలునికి, ఆయన సైన్యానికి హారతులు పట్టి ఘనంగా స్వాగతం పలికారు.

అనంతరం నల్ల సోమనాద్రి క్రీస్తుశకం 1706 లో కాశీ యాత్రకు బయలుదేరి క్రీస్తుశకం 1712 లో అక్కడ రామలింగేశ్వర దేవాలయాన్ని నిర్మించాడు. అతని పరిపాలన క్రీస్తుశకం 1712 వరకు సాగింది సోమనాద్రి గొప్ప వీరుడే కాకుండా మంచి కళాపోషకుడు అతడు స్వయంగా కవి .

పెద్ద సోమ భూపాలుడు ఎంతో మంది కవులను రామాయణాన్ని సంస్కృతం నుంచి తెలుగులోకి అనువదించడానికి నియమించాడు పెద్దన సోమయాజి కొత్తపల్లి రామచంద్ర చార్యులు గార్గేయపురం సుబ్బయ్య శాస్త్రి కామసముద్రం అప్పల చార్యులు బోరవెల్లి శేషాచార్యులు మొదలైనవారు రామాయణాన్ని సంపూర్ణంగా తర్జుమా చేశారు

ఢిల్లీ పీఠంపై బహద్దూర్షా బలహీన పాలనసాగుతున్న కాలంలో దక్షిణ సుభేదార్ నిజాం ఉల్ ముల్క్ హైదరాబాద్ సంస్థానాన్ని స్వతంత్ర రాజ్యంగా ప్రకటించుకున్నాడు. అయితే హైదరాబాద్ సంస్థానంలో అంతర్భాగంగా ఉన్న గద్వాల సంస్థానాధీశుడు సోమనాద్రి మాత్రం బహద్దూర్ షా కు అనుయాయిగానే పాలన కొనసాగించాడు. ఇది సహించని నిజాం తన సేనాని అయిన దిలీప్ భానుడిని ఉసిగొల్పి గద్వాల సంస్థానంపై దండయాత్రకు పంపించాడట. దిలీప్ భానుడి సేన, సోమనాద్రి సేనలు కర్నూలు సమీపంలోని

నిడ్జూర్ దగ్గర భీకరంగా తలపడ్డాయి. చివరికి ఈ యుద్ధంలో సోమనాద్రి వీరమరణం పొందగా, సోమన పెద్ద భార్య రాణి లింగమ్మ నిజాంతో సంధి కుదుర్చుకుని పాలన కొనసాగించింది.

రాజ శోభనాద్రి రాణులు 1799లో రమణయ్య అనే వ్యక్తిని పాలనా వ్యవహారాల నిర్వహణకు నియమించారు. అతడు 1724 వరకు పాలన నిర్వహించాడు తర్వాత శోభనాద్రి పెద్ద భార్య అమ్మ కమ్మ క్రీస్తు శకం 1725 వరకు పరిపాలించింది తదనంతరం అతని పెద్ద భార్య రాణి లింగమ్మ క్రీస్తుశకం1724 -1739 వరకు పాలించింది ఆమె పాలన కాలంలో గద్వాల సంస్థ అభివృద్ధి చెందింది ఆమె బీచుపల్లి కృష్ణానది మధ్యలో ఉన్న ఎత్తయిన కొండపై దుర్గం నిర్మాణం చేపట్టింది చెరువులను నిర్మించి ఆమె నాగన్న అనే కుమారుడు తిరుమల.

## 2.కల్లా వెంకన్న ( నమ్మిన బంటు)

## 1712 -1719

నల్ల సోమనాద్రి పరిపాలన అనంతరం సంస్థానాన్ని పర్యవేక్షించడానికి ఆయనకు నమ్మినబంటుఆప్తుడు అయినటువంటి కల వెంకన్న నియమితు డయ్యాడు.ఇతడు క్రీస్తు శకం 1712 నుంచి 1719 పాలించడం జరిగింది అంటే దాదాపుగా ఏడు సంవత్సరాలు ఈయన సంస్థాన పాలకుడిగా ఉండటం జరిగింది.

## 3.రమణయ్య ( నమ్మిన బంటు)

## 1719 -1723

నల్ల సోమనాద్రి రాచకార్యాల నిర్వహణ నిమిత్తం మేరకు కల వెంకన్న తర్వాత పరిపాలనలో న్యాయ శాఖ లో సుశిక్షితుడైనటువంటి రమణయ్య అనే వైదిక బ్రాహ్మణుని నియమించాడు. రమణయ్య క్రీస్తు శకం 1719 -1723 ఈ మధ్యకాలంలో నాలుగు సంవత్సరాలు సంస్థానాన్ని పరిపాలించడం జరిగింది ఈయన కాలంలో మనకు సంస్థానం కవుల సాహిత్యానికి సంబంధించిన వివిధ రకాల అనువాదం గ్రంథాలు పూర్తవడం జరిగింది.

## 4.రాణి అమ్మకుమ్మ (నల్ల సోమనాద్రి భార్య-1)

## 1723 -1724

రమణయ్య అనంతరం సోమనాద్రి పెద్ద భార్య అమ్మకుమ సంస్థాన పాలకురాలిగా 1723 -1724 ఒక సంవత్సరం కాలం మాత్రమే పాలన చేయడం జరిగింది. ఈమె అతి తక్కువ కాలం పరిపాలన చేయడం జరుగుతుంది

## 5.రాణి లింగమ్మరాణి (నల్ల సోమనాద్రి భార్య-5)

## 1724 -1738

రాణి అమ్మకుమ్మ పరిపాలన అనంతరం సోమ భూపాల్ రెండవ భార్య అయినా రాణి లింగమ్మ గద్వాల సంస్థానానికి క్రీస్తు శకం 1725 నుండి 1738 వరకు అంటే దాదాపుగా 13 సంవత్సరాల పరిపాలన చేయడం జరిగింది. ఈమె పరిపాలన కాలంలో గద్వాల సంస్థానం లో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. ఆమె బీచుపల్లి వద్ద కృష్ణానది మధ్యలో ఉన్న ఎత్తైన కొండపై దుర్గ నిర్మాణాన్ని ప్రారంభించింది. సంగాల, తాండ్ర పార్టీ చెరువులను మరియు త్రాగు నీటి ఎద్దడి నివారణకు గద్వాలలో లింగమ్మ భావి తవ్వించారు. రాణి లింగమ్మ పరిపాలన కాలంలో 1723 లో నిజం తో సంధి చేసుకుని ఆయన అధికారాన్ని రాణి లింగమ్మ అంగీకరించారు. రాణి లింగమ్మ కు సంతానం లేనందున ముండ్లదిన్ని గ్రామ వాసవి నాగన్న కుమారుడైన తిరుమల రాయని దత్తత తీసుకుంది.

## 6.రాజా తిరుమల రావు-1

### ( పెద్ద సమస్య భూపాలుడు లింగమయ్య మొదటి కొడుకు) 1738-1742

రాణి లింగమ్మ గారి దత్తత కుమారుడు రాజా తిరుమలరావు 1739- 1742 వరకు ఆయన కేవలం మూడు సంవత్సరాలు మాత్రమే పరిపాలన చేయడం జరుగుతుంది. సంస్థానాన్ని పాలించిన ప్రారంభించిన బీచుపల్లి కృష్ణా నది ఈ ప్రాంతంలో నిజాం కొండ నిర్మాణాన్ని పూర్తి చేశారు అనంతరం ఇతని చిన్న భార్య రాణి చుక్కమ్మ పాలన చేయడం జరిగింది.

# 7.రాణి మంగమ్మ

### ( తిరుమల రావు భార్య-1) 1742-1742

రాజా తిరుమలరావు అనంతరం అతడి మొదటి భార్య అయినటువంటి రాణీ మంగమ్మ  ఒక నెల ఇరవై ఎనిమిది రోజులు మాత్రమే పరిపాలన చేయడం జరిగింది

# 8.రాణి చుక్కమ్మ

### ( తిరుమల రావు భార్య- 2)1743-1747

రాజా తిరుమలరావు రెండవ భార్య రాణి చుక్కమ్మ ఈమె 1743 నుండి 1747 వరకు గద్వాల సంస్థానాన్ని ఆమె పాలించారు. ఈమె పరిపాలన కాలంలో నిజాం కోట లో ఆంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్టింపచేయడం జరిగింది. బోరవెల్లి గిరి అమ్మ దత్త పుత్రుడు అయిన రామారావు చొక్క అమ్మకు మరిది ఇతడు చుక్కమ్మ కోరిక ప్రకారం ఆమె కుమారులైన రాజా చినసోమ భూపాలుడు దత్తత తీసుకొని తన గ్రామాలను గద్వాల సంస్థానంలో చేర్చాడు ఈ విధంగా కాయ దక్షత గల ముందుచూపుతో తన కుమారుల సంరక్షణ బాధ్యతను అప్పగించింది.

# 9.రాజారామ భూపాలరావు-1

### ( పెద్ద సోము భూపాలుడు కే లింగమ్మ రెండవ కుమారుడు బోరవెల్లి దత్త కుమారుడు) 1743-1747

పెద్ద సోమ భూపాలుని రెండవ కుమారుడు రామారావు అతని బోరవెల్లి సంస్థానం రాణి గిరి అమ్మ దత్త తీసుకున్నది పిన్న వయసులో ఉన్న తన కుమారులను రక్షించుకోవడానికి గద్వాల రాజ్యభారాన్ని నిర్వహించటానికిరాయుడిని బోరవెల్లి నుండి గద్వాలకు పిలిపించుకున్నారు రాణి చుక్కమ్మ అనుమతితోనే ఆమె కుమారుడు చినసోమ భూపాలుని పక్షాన 1747 నుండి 1761 వరకు రామారావు పరిపాలన కొనసాగించారు ఆయన హయాంలోనే బోరవెల్లి సీమలోని గ్రామాల అన్నింటిని గద్వాల సంస్థానం లో చేర్చారు రాజవోలు జమీందారు తో యుద్ధం చేసి ఆయన స్వాధీనంలో గల 8 గ్రామాలను కూడా గద్వాల సంస్థానం లో కలిపారు మీరు అలంపురం నవాబు సహాయంతో కర్నూలు నవాబు పై యుద్ధం చేసి ఇ అతని ఓడించి ఆయనకు సంబంధించిన నగలను దక్కను పీత ధ్వజం అనగా పసుపుపచ్చ స్వాధీనం చేసుకున్నారు కర్నూలు సీమలోని ఆవుకు తాలూకా వరకు వీరు తమ విజయ దుందుభి ని కొనసాగించి బేతంచెర్ల చెన్నకేశ్వర స్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు కర్నూలు లోనే 19 ప్రాంతాలపై నాడే గౌడ కం ను సంపాదించాడు ఈయన 1761 లో చనిపోయారు

# 10.రాజా సోమ భూపాల్- 2,1762-1793

రాజా చినసోమ భూపాలుడు 1762 నుంచి 1794 వరకు పరిపాలన కొనసాగించారు బీరు గంధంపల్లి పాలకులను ఓడించి ధరూరు పరిజ్ఞానాలను గద్వాల సంస్థానం లో చేర్చుకున్నారు. వారు గద్వాల కోట లోని చెన్నకేశవ దేవాలయానికి శిఖరాన్ని తన భార్య పేరు కట్టించారు. 1779లో గద్వాలలో ని చెన్నకేశవ ఆలయానికి ఉత్తరాన రామాలయ నిర్మాణం జరిగింది. నిజాం నవాబుకు రాజా చినసోమ భూపాలుడు పై గల అభిమానం వల్ల రాయచూరు బళ్లారి సుబేదారు లను గద్వాల రాజు ఆజ్ఞమేరకు పని చేయవలసిందిగా ఆదేశించాడు. 1773 -1775 బేతంచర్ల సిమలపై వీరికి గల నాటి గౌడ అధికారాన్ని కర్నూలు నవాబు రద్దు చేశారు. ఆంధ్ర వాంగ్మయ అభివృద్ధికి వీరి కాలం అతి ముఖ్యమైనది రాజా చినసోమ భూపాలుడు ని అభినవ భోజుడు అని ఆయన సమకాలీనులు వర్ణించే వారు రాజా చినసోమ భూపాలుడు 1794లో వ్యాధిగ్రస్తుడై మరణించాడు.

# 11.రాజా రామ భూపాలుడు-2

**1794-1807**

**రాజా చినసోమ భూపాలుడు అనంతరం రామ భూపాలుడు 1794 నుంచి 1807 వరకు పరిపాలన కొనసాగించారు. వీరికి పుత్ర సంతానం లేదు రామ భూపాలుని కుమార్తె కుమారుడు సీతారాముల వివాహం చేసుకున్నారు.**

# 12.రాజా సీతారాం భూపాలుడు-1(1807-1840)

## ( రాజా రామ్ భూపాల్ అల్లుడు)

13 సీతారామ భూపాలుని రామ భూపాలుడు ఇల్లరికం ఉంచుకొని రాజా రామ భూపాలుడు అని పేరుపెట్టి పాలన భరణి అప్పగించాడు 1800 సంవత్సరంలో నిజం

# 13.రాణి లింగమ్మ-2

## ( సీతారాం భూపాల్ రెడ్డి మొదటి భార్య) 1840-1841

రాణి లింగమ్మ 2భూపాలుని మరణానంతరం ఆయన మొదటి భార్య లింగమ్మ 1839 నుండి 1841 వరకు కొనసాగించారు . ఆమె వడ్డేపల్లి ఎల్లారెడ్డి కుమారుడు రామన్న దత్తత తీసుకొని అతడికి రాజా సోమ భూపాలుడు- 3 అని పేరు పెట్టి పాలన భారాన్ని అప్పగించారు.

# 14.రాజా సోమ భూపాలుడు"-2

## ( రాణి లింగమ్మ దత్తపుత్రుడు) 1841

సోము భూపాలుడు కానీ లింగమ్మ దత్తపుత్రుడు కేవలం ఒక సంవత్సరం మాత్రమే చేయడం జరుగుతుంది అయితే ఇతని కాలంలోనే మనకు అత్యంత తక్కువ మనం చూడవచ్చు.

# 15.రాణి వెంకటం లక్ష్మమ్మ

## (రాజా సీతారామ భూపాలుడు భార్య-3) , (1841-1865)

రాజా సీతారామ భూపాలుడు మూడవ భార్య వెంకట లక్ష్మమ్మ 1941 సంవత్సరంలో రాజ్యభారాన్ని వహించారు. ఆమె గద్వాలలో కేశవ్ ఆలయానికి గోపురం కట్టించారు . ఆమె కాలంలో గద్వాలకు పోలీస్ ,రెవెన్యూ అధికారి లభించాయి . తద్వారా తక్కువ కాలంలోనే గద్వాల సంస్థానంలోని ప్రజలకు అనేక రకాల సదుపాయాలు కల్పించడంలో రాణి వెంకట లక్ష్మమ్మ గారు కృషి చేశారు.

# 16.రాజా  రామ భూపాల్-2

## ( రాణి వెంకట లక్ష్మమ్మ దత్తపుత్రుడు),(1865-1901)

రాణి వెంకటలక్ష్మి అనంతరం రాజా రాంభూపాల్ వెంకట లక్ష్మమ్మ దత్తపుత్రుడు. వెంకట లక్ష్మమ్మ తనకు సంతానం లేనందువల్ల మేనల్లుడైన వెంకటాపురం రామకృష్ణ రెడ్డి కుమారుడు రామన్నను దత్తత తీసుకొని నిజాం ప్రభువు అనుమతి పొందింది ఇతనికి రాజా రాంభూపాల్ అని పేరు పెట్టి 1845లో పట్టాభిషేకం చేశారు. రాజా రామ్ భూపాల్ పిన్న వయస్కుడైన ఉండటంవల్ల 1840 నుంచి 1850 వరకు రాణి వెంకటలక్ష్మి అమ్మ రాజ్యాన్ని ఏలారు . 1865 నుంచి 1901 వరకు రాజా రాంభూపాల్ 2 స్వయంగా పాలన బాధ్యతలను చేపట్టారు ఈ కాలంలోనే కొన్ని మార్పులు జరిగాయి నిజాం నవాబు పాలన అధికారంలో ఈ సంస్థానం బ్రిటిష్ వారితో సంబంధాలను ఏర్పరుచుకున్నారు రాజా రామ్ కి ఇద్దరు భార్యలు మొదటి భార్య దోమకొండ సంస్థానాధీశుల రాజా సోమేశ్వర రావు బహదూర్ పుత్రిక రామక్క .రెండవ భార్య మహబూబ్నగర్ జిల్లా తాటికొండ సంస్థానానికి చెందిన లక్ష్మీదేవమ్మ.

# 17.రాజా సీతారామ భూపాలుడు-3.

## ( రాజా రామ్ భూపాల్ అని దత్తత పుత్రుడు) (1901-1924).

ఇతను రాజా రాంభూపాలని దత్తత పుత్రుడు రామ భూపాలుని-2 సంతానం లేనందున ఆయన సోదరుని పుత్రుడైన వెంకటరామారెడ్డి పెంచుకున్నారు. ఈ వెంకట రామారెడ్డి కి మహారాజా సీతారాం భూపాల్ బహదూర్ అని నామకరణం చేసి నిజాం నవాబు నుండి అనుమతి పొంది 1901లో గద్వాల సంస్థానం అధిష్టించారు. మహారాజా సీతారాం భూపాల్ 1901 నుంచి 1924 వరకు ఈ సంస్థానాన్ని పరిపాలించారు వీరి కాలంలోనే ఈ సంస్థానం అన్ని విధాల అభివృద్ధి చెందింది 1912లో ఢిల్లీ దర్బార్లో వీరికి గొప్ప సన్మానం జరిగింది. కర్నూలు తాలూక ఊలుచాలా గ్రామానికి చెందిన కర్ రెడ్డి గారి  కుమార్తె ఆదిలక్ష్మి దేవ మను వీరు వివాహం చేసుకున్నారు. రాజా సీతారాం భూపాల్ అన్నకి వరలక్ష్మి దేవమ్మ ,శ్రీ లక్ష్మీ దేవమ్మ అనే ఇద్దరు పుత్రికలు కలిగారు. 1924 మే 12వ తేదీన అనారోగ్యం కారణంగా రాజా గారు గద్వాల్ లోనే దివంగతులైనారు.

# 18.మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ

## ( రాజా సీతారాం భూపాల్ భార్య),(1924-1949)

రాజా సీతారాం భూపాల్ అనంతరం వారి ఏకైక ధర్మపత్ని మహారాణి అది లక్ష్మీ దేవమ్మ పరిపాలనాధికారి చేపట్టారు ఆది లక్ష్మీదేవమ్మ పాడిన 1924 నుంచి 1949 వరకు కొనసాగింది.నవాబును ఎదురించిన వీరవనిత. గద్వాల సంస్థానాన్ని స్వతంత్ర సంస్థానంగా ప్రకటించి పాలించింది. సీతారామభూపాలునికి సంతానం లేకపోవడంచే నిజాం నవాబు మిర్ ఉస్మాన్ అలీఖాన్ తమ రాజ్యంలో గద్వాల సంస్థానాన్ని కలుపుకుంటే, రాణి న్యాయపోరాటం చేసి సంస్థానాన్ని తిరిగి చేజిక్కించుకుంది. సంస్థానంలో సంప్రదాయంగా వస్తున్న సాహిత్య పోషణను కొనసాగిస్తూ, ఎందరో కవులను ఆదరించి గద్వాలకు విద్వద్గద్వాలగా కీర్తి రావడానికి కారకులయ్యారు. ఎంతోమంది కవుల పుస్తకాలను ముద్రింపజేశారు. 1949 లో సంస్థానాల, జాగీర్ధారుల పాలనలు రద్దు కావటంతో రాణి సంస్థానపు ఆస్తులను, చారిత్రాత్మక గద్వాల కోటను ప్రభుత్వ పరం చేశారు. 1663లో రాజా పెద సోమభూపాలుడి పాలనతో ప్రారంభమైన గద్వాల సంస్థానపు పాలన 1949లో మహారాణి ఆదిలక్ష్మిదేవమ్మ పాలనతో ముగిసింది. ఆమె పేరు మీదుగా గద్వాల కోటలో మహారాణి ఆదిలక్ష్మిదేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటుచేశారు. ఇది మహబూబ్ నగర్ జిల్లాలో ఏర్పాటైన మొదటి డిగ్రీ కళాశాల. రాణి 18.08.1953లో అస్తమించారు.1623లో మహారాజ పెద్ద సోమభూపాల్ పాలనలో అస్తిత్వం లోకి వచ్చిన గద్వాల సంస్థానం 1949లో మహారాణి ఆదిలక్ష్మి పాలన అంతమైంది.

# 19.రాజా కృష్ణ రామ్ గోపాల్

## ( రాణి ఆదిలక్ష్మి దేవి దేవ మొగుడు మనవడు)

## (1949-1953)

ఇతడు మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ మనవడు లక్ష్మీదేవమ్మ కు పుత్ర సంతానం లేనందున ప్రథమ పుత్రిక దోమల కొండ రాజా సోమేశ్వర రావు భార్య వరలక్ష్మి దేవమ్మ జేష్ఠ పుత్రుడైన రాధా కృష్ణ రాంభూపాల్ చిన్న వయసులోనే దత్తత తీసుకొని పట్టాభిషిక్తుని చేశారు. రాజా వారి పక్షాన రాణి ఆదిలక్ష్మి దేవమ్మ గారు పరిపాలన కొనసాగించారు. 1949లో గద్వాల సంస్థాన జాగీరు రద్దు అయింది.18 ఇది ఆగస్టు 1953 వ తేదీన మరణించాడు.

# 6.ఆర్థిక వ్యవస్థ

గద్వాల సంస్థానం సముద్రమట్టానికి 1068 అడుగుల ఎత్తులో ఉంది 1345 -47 (అసలీ ఉర్దూ ) ప్రభుత్వ లెక్కల నివేదిక ప్రకారం ఈ తాలూకాలో సగటు వర్షపాతం 35 (inches)అంగుళాలు ఇక్కడ ముఖ్యమైన ఆహార పంటలు జొన్న ,సజ్జలు ,కొర్రలు ,మొక్క జొన్నలు అలాగే ముఖ్యమైన వాణిజ్య పంటలు పత్తి ,వేరుశనగ, కంది ,పెసర తదితర కాయధాన్యాలు కూడా ఇక్కడ పండుతాయి.

## గద్వాలసంస్థాన ప్రధానఆదాయం:-

గద్వాల సంస్థానం లో భూమి 16807 ఎకరాలు రెవెన్యూ ఆదాయం Rs 1,97,413 ఆలయం తో కలిపి మొత్తం Rs 2,52,041 అటవీశాఖ నుంచి Rs 80,484 Rs కాగా రెవిన్యూ నుండి Rs 3,48,962 వచ్చేది. ప్రెస్ నుంచి Rs 18, 175 టాటా రిజిస్ట్రేషన్ నుంచి Rs 1, 792 న్యాయశాఖ నుంచి Rs 46,576 విరాళాల రూపంలో వచ్చేది ఇతర ఆదాయాల మొత్తం కలిపి గద్వాల సంస్థానానికి అప్పట్లో Rs 10 Lakhs లక్షల వరకు ఆదాయం వచ్చేదని చరిత్రకారులు చెబుతున్నారు

గద్వాల సంస్థానం లో పూర్వం అత్యధికంగా వస్తు మార్పిడి పద్ధతి ద్వారా సంస్థాన ప్రజలు తమకు అవసరమైన వనరులను సమకూర్చుకునే వారుఅయితే గద్వాల సంస్థానంలో ప్రత్యేకంగా హైదరాబాద్ రాష్ట్రం తర్వాత ఏకైక నాణేలముద్రణాలయం గద్వాల సంస్థానం లో కలదు.అత్యంత కట్టుదిట్టమైన ఏర్పాట్లు సుశిక్షితులైన సైన్యం పహారా మధ్య సహజంగా కరెన్సీ ముద్రణ సాగుతుంది మరి అలాంటి ఏర్పాట్లను గద్వాల సంస్థానం ఆ రోజుల్లో చేయగలిగింది అంటే ఇది నిజంగా గర్వించాలిశీన విషయం అదే సమయంలో గద్వాల సంస్థానానికి నిజాం ప్రభుత్వంలో ఉన్న పలుకుబడిని ప్రాముఖ్యతను నిరూపిస్తున్నది ఇలా నిజాం సామ్రాజ్యంల లో 14 సంవత్సరాలు ఉండగా ఏ సంస్థానానికి దక్కని ఈ అరుదైన కీర్తి ఘనత గద్వాల సంస్థానం సొంతం చేసుకున్నది.

గద్వాల సంస్థానాధీశులు ఆర్థికంగా ఎదగడానికి స్థానికంగా సంఘాల చెరువు, తాండ్రపాడు చెరువులను, లింగమ్మ భావి, చుక్కమ్మ బావులను మరియు పంటకు అవసరమైనటువంటి రుణాన్ని ప్రజలకు అందించే వారు ప్రజలకు నిత్యం అవసరమయ్యే ఆహార ధాన్యాలను భద్రపరిచేందుకు సుశిక్షిత స్థావరాలను గోదాములను గద్వాల సంస్థానాధీశులు ఏర్పాటు చేసేవారు మరియు రైల్వేలు లైను, ప్రధాన రహదారులను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది.తద్వారా గద్వాల సంస్థానాధీశులు పూర్తిస్థాయిలో ఆర్థికంగా మరియు రాజకీయంగా శక్తివంతమైన సంస్థానంగా సుదీర్ఘకాలం పాటు పరిపాలించడం జరిగింది.

# 7.సాంస్కృతిక- సంప్రదాయాలు ప్రాముఖ్యత

సంస్కృతి అనే పదం (లాటిన్, స్పానిష్, పోర్చుగీస్ Cultura, ఫ్రెంచ్, ఆంగ్లం Culture, జర్మన్, స్వీడిష్ Kultur) అనేది మానవ సమాజం జీవన విధానంలో ప్రముఖమైన విషయాలను - అనగా జీవనం, ఆచారాలు, వ్యవహారాలు, ప్రమాణాలు, మతం, సంబంధాలు, పాలన - వంటివాటిని సూచించే పదం. దీనికి ఆంగ్ల పదమైన కల్చర్ (సంస్కృతి) లాటిన్ పదం కల్చుర లేదా కొలెరె అనేవి "పండించడం" అనగా వ్యవసాయం చేయడం నుండి ఉద్భవించాయి. సమాజంలో ముఖ్యమైన పద్ధతులు, నిర్మాణాలు, వ్యవస్థలు ఆ సమాజం యొక్క సంస్కృతిని సూచిస్తాయి. సంస్కృతిని సూచించే సంకేతాలు, నిర్మాణాలు, వ్యవస్థలు, ఆచారాలు, వ్యవహారాలు ఇదమిత్థమైన హద్దులు లేవు, అవి నిరంతరాయంగా మారుతుంటాయి. ఒకదానితో ఒకటి కలుస్తూ, విడిపోతూ పరిణామం చెందుతుంటాయి.

ఒక సమాజం జీవనంలో మిళితమైన కళలు, నమ్మకాలు, సంస్థలు, తరాలలో జరిగే మార్పులు, తరాల మధ్య వారసత్వంగా కొనసాగే విధానాలు అన్నీ కలిపి "సంస్కృతి" అంటారు. ఒక సమాజం యొక్క సంపూర్ణ జీవన విధానమే ఆ సమాజపు సంస్కృతి అని నిర్వచింపవచ్చును. ఆ సమాజంలో పాటించే ఆచారాలు, పద్ధతులు, అభివాదాలు, వస్త్రధారణ, భాష, మతం, ఆటలు, విశ్వాసాలు, కళలు - అన్నీ కలిపి సంస్కృతి అవుతాయి. గతించిన కాలం గురించి భవిష్యత్ తరాలకు అందించే గొప్ప వారధి సంస్కృతి.

ఒక సమాజం చేసిన, వాడిన పరికరాలు, నిర్మించిన కట్టడాలు, వారి సంగీత, కళ, జీవన విధానం, ఆహారం, శిల్పం, చిత్రం, నాటకం, నాట్యం - ఇవన్నీ ఆ సమాజపు సంస్కృతిని సూచిస్తాయి.ఒక సమాజంలో ఉన్న వస్తు వినియోగం, సంపన్నత, జానపద వ్యవహారాలు కూడా సంస్కృతిగా భావింపబడుతాయి.వస్తువుల వినియోగమే కాకుండా ఆటి ఉత్పత్తి విధానం, వాటిని గురించిన దృక్పథం, సమాజంలో ఆ వస్తువులతోపాటు పెనవేసుకొని పోయిన సంబంధాలు, ఆచారాలు కూడా సంస్కృతిలోనివే అని మానవ శాస్త్రజ్ఞులు భావిస్తారు. కనుక కళలు, విజ్ఞానం, నైతికత కూడా సంస్కృతేనని వీరి అభిప్రాయం.

## జాతర్ల

హిందూ సంప్రదాయంలో దేవతలు దేవుళ్ళు పుణ్యస్త్రీలను మహిమగల స్త్రీ పురుషులను పూజించడం జరుగుతూ వస్తుంది. ఏదేమైనప్పటికీ కొన్ని నిర్దిష్ట రోజులలో పూజింగ చేయడానికి జాతర అంటారు జాతరను యాత్ర అని కూడా అంటారు ప్రతి గ్రామాన్ని కి ఒక దేవత ఉన్నా మన దేశంలో లెక్కలేనన్ని జాతర జరుగుతున్నాయి  గద్వాల్ సంస్థానంలో వివిధ రకాల ప్రాంతాలలో వివిధ రకాల దేవతలను పూజించడం జరుగుతుంది అందులో కొన్ని ప్రత్యేకమైన జాతర్ల ను  జోగులాంబ గద్వాల జిల్లా లో ఇప్పటికీ చూచి పండుడవచ్చు అవి.

- మల్దకల్ తిమ్మప్ప జాతర
- ఏలూరు జాతర
- పాల్వాయి జాతర
- గద్వాల్ జాతర( పెద్ద జాతర చిన్న జాతర)
- జమ్ములమ్మ జాతర
- బీచ్ పల్లి జాతర
- గట్టు జాతర
- పాగుంట జాతర
- రాజోలు జాతర మొదలైనవి.

# భాష

గద్వాల్ సంస్థానంలోని భాష ప్రాముఖ్యమైనది. గద్వాల్ సంస్థానంలోని ప్రధానంగా సాంస్కృతిక కార్యక్రమాలలో అత్యధికంగా వాడే భాష తెలుగు,సంస్కృతం, ఉర్దూ, కన్నడ, హిందీ, ఇంగ్లీష్ తదితర భాషలు అద్వితీయంగా వాడుకలో ఉండేవి. గద్వాల సంస్థానం లో అత్యధికంగా భాషా సాహిత్యం పై కవిత సమ్మేళనాలు, రచన పోటీలు, బాషా పాండిత్యం మొదలైనవి నిత్యం జరుగుతూ ఉండేవి. గద్వాల సంస్థానాధీశుడు పెద్ద సోమభూపాలుడి కాలంలోని రామాయణం గ్రంథాన్ని సంస్కృత భాష నుండి తెలుగులోకి  ఆధునీకరించడానికి కవులను నియమించడం జరిగింది.

# ఆహారం

గద్వాల సంస్థానంలో అత్యధికంగా వరి ,జొన్న, మొక్కజొన్న గోధుమలు పెసర్లు మొదలైన తృణధాన్యాలు ఆహార పంటలు పండించేవారు.  గద్వాల సంస్థాన ప్రజలు అత్యధికంగా జొన్న సంకటి, వరితో చేసిన అన్నం, జొన్న రొట్టెలు కూరగాయలు వంటి ఆహారపు అలవాట్లు కలదు.దాంతోపాటు కొన్ని వాణిజ్య పంటలు కూడా పండించే వారు అయితే వీటికి ప్రత్యేకత చాలా ఉంది ఎందుకంటే ఇక్కడ పండించే పంటలు చాలా నాణ్య మైనటువంటి పంటలు ఇక్కడ పండే పంటలను తూర్పు పడమర తీర ప్రాంతాల ద్వారా యూరోపియన్స్ వ్యాపారవర్తకులు విదేశాలకు తరలించేవారు చేసేవారు.






# చేనేత వస్త్రాలు

ఈ సంస్థానం లో ఉత్పత్తి అయ్యే ఖద్దరు చేనేత వస్త్రాలు అఖండ ఖండాంతరాల్లో ప్రశస్తి పొందాయి. నేటికీ వేలాది చేనేత కార్మికులు  ఇక్కడున్నారు. ఈ తాలూకాలో గట్టు, మాచర్ల రాజోలి, గద్వాల ప్రాంతాల్లో తయారయ్యే చేనేత జారీ ,చీరలు దేశదేశాల్లో ప్రసిద్ధిపొందాయి. ఇక్కడ మగ్గంపై నేసే చేనేత చీరలు, రవికెలు మున్నగు వాటి నాణ్యతను మోజుపడి ఎంతో మంది మహిళలు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతారు. ఇక్కడికి అందరు మెట్టుపల్లి ఖద్దరు కన్నాను నాణ్యమైన,శ్రేష్టమైనది.ఇతర ప్రాంతాల వారు గుర్తించి నేటికి

ప్రశంసిస్తూ ఉండటం విశేషంగా చెప్పవచ్చు.  ప్రత్యేకించి ప్రతిఏటా తిరుమల తిరుపతి దేవస్థానా పుణ్యక్షేత్రానికి ప్రతి ఏడాది ఉత్సవాలకు ఇక్కడినుంచి అమ్మవారికి పట్టుచీరను ప్రత్యేకించి తయారు చేసి పంపించడం జరుగుతుంది. సుమారు నాలుగు శతాబ్దాలుగా గద్వాల సంస్థానాధీశుల కాలం నుంచి తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి పంచెలను సమర్పించే సంప్రదాయం ఉంది. నాటి రాజు సీతారాం భూపాల్ గద్వాల సంస్థానాధీశుల ఇష్టదైవమైన వెంకటేశ్వరస్వామివారికి పంచెలను సమర్పించే పద్ధతిని ప్రవేశపెట్టాడు. అతని వారసులు నేటికికూడా ఈ పద్ధతిని కొనసాగిస్తున్నారు.





# 8.గద్వాల సంస్థానం లోని సాహిత్యాభివృద్ధి

విద్వగద్వాలగా పండితులచే కీర్తింపబడిన గద్వాల సంస్థానం తెలంగాణ సంస్థానాలు అన్నింటిలో విశిష్టమైంది.విలక్షణమైంది **గద్వాల సంస్థానాధీశులు పాకనాటి రెడ్లు వీరిది మీడామిళ గోత్రం ముష్టిపల్లి వంశం .వీరి సంప్రదాయం వైష్ణవం చెన్నకేశవ స్వామి వీరి కుల దైవం. వీరు వైష్ణవ సంప్రదాయం సాహిత్య కళా పోషణలో పాండిత్య పరీక్షల నిర్వహణలో పండిత పోషణలో ప్రజారంజక పాలన లో సాధించిన ఘనత గద్వాల ప్రభువుల ప్రత్యేక తెలియజేస్తుంది.**

**నిజాంరాష్ట్రంలోని సంస్థానాలలోకెల్లా గద్వాల సంస్థానంలో సాహితీపోషణ అధికంగా ఉండేది,] సంస్థానాధీశులు విద్యావేత్తలకు, కళాకారులను ఆదరించారు. సంస్థానంలో ప్రతి సంవత్సరం మాఘ, కార్తీక మాసాలలో సంగీత, సాహిత్య సభలు జరిగేవి. రాజాపెదసోమభూపాలుడు స్వయంగా కవి. అతను జయదేవుని గీతాగోవిందాన్ని తెలుగులోకి అనువదించాడు. 1761 నుండి 1794 వరకు పాలించిన చినసోమభూపాలుడు కవిపండితులను ఆదరించడమే కాకుండా, స్వయంగా రచనలుచేశాడు. ఇతని ఆస్థానంలో అష్టదిగ్గజాలనే 8 మంది కవులు ఉండేవారు. ఇతని కాలాన్ని గద్వాల సంస్థానంలో ' సాహిత్య స్వర్ణయుగం ' గా చెబుతారు. ప్రముఖకవి సోమయాజులు, అలంకార శిరోభూషణం రచించిన కందాళాచార్యులు ఇక్కడివారే. ఆంధ్రదేశంలోని ఎక్కడెక్కడి కవులో ఇక్కడి రాజుల దర్శనానికి వచ్చేవారు.**

## తిరుపతి వేంకటకవుల ఉదంతం:-

ఆంధ్రదేశంలో తిరుపతి వేంకటకవులు తిరుగని ప్రదేశం లేదు. వారికున్న ప్రశస్తే వేరు. అలాంటి ప్రముఖ కవులకు కూడా గద్వాల సంస్థానపు రాజుల దర్శనం అంత సులభంగా దొరకలేదనటానికి ఓ ఉదాహరణ ఈ సంఘటన. ఒక రోజు తిరుపతి వెంకటకవులు గద్వాల సంస్థానానికి వచ్చారు. రాజ దర్శనం కాలేదు. ఒకటి, రెండు రోజులు గడిచిపోయింది. అయినా దర్శన భాగ్యం కాలేదు. పట్టువదలని కవులు పట్టణాన్ని వదలకుండా వండుక తిని ఎదురు చూశారు. అయినా రాజదర్శనం కాలేదు. ఇక విసుగొచ్చిన కవులు ఒక రోజు " చర్ల బ్రహ్మయ్య శాస్త్రి శబ్ద శాస్త్రం చెప్ప / వంట నేర్పించే గద్వాల రాజు " అని ఓ కాగితం మీద రాసి రాజా వారికి పంపించారట. దానితో జరిగిన తప్పిదాన్ని తెలుసుకున్న రాజా వారు వెంటనే కవులను రప్పించి, వారి పాండిత్య ప్రదర్శనకు కావలసిన ఏర్పాట్లు చేయించి, తదనంతరం ఘనంగా సత్కరించి, సంభావనలు అందజేశారట.

ఈ తిరుపతి వెంకటకవులే ఒకనాడు విజయనగర రాజుల దర్శనార్థం వెళ్ళినప్పుడు, అక్కడి దివాను కోదండరామారావు సాహిత్య సభకు కాకుండా. సన్మానానికి ఏర్పాటు చేయగా కోపమొచ్చిన తిరుపతి కవులు అతనిని ఉద్దేశించి...

అటు గద్వాలిటు చెన్నపట్టణము మధ్యంగల్లు దేశమ్ము నన్

జటుల స్ఫూర్తి శతావధానములు మెచ్చం జేసియున్నట్టి మా

కిటు రాజీయక యున్న దర్శనము నింకెవ్వానికీ రాజొసం

గుట? చెప్పంగదవయ్య పాలితబుధా! కోదండరామాభిధా!]. అంటూ చెప్పిన పద్యంలో.... సాహిత్యానికి గద్వాల ఒక గొప్ప స్థానమన్న విషయం ఋజువవుతుంది.

## <u>గద్వాల సంస్థానం- కవి పండితులు- సాహిత్య సేవ:-</u>

- పెద సొమ్ము భూపాలుడు- గీత గోవిందం అని అష్టపదులను తెలుగులో కి అనువదించాడు
- కొటికలపూడి వీర రాఘవ కవి -యద శ్లోక తాత్పర్య భారత్తో ఉద్యోగ పర్వము
- చినసోమ భూపాలుడు -ప్రతి శాస్త్రం ను తెలుగులోకి అనువదించాడు
- కదం పెద్దన సోమయాజి -మత్స్య పురాణం శేష శైలేశ లీల ముకుంద విలాసం ఆధ్యాత్మిక రామాయణం
- కొత్తపల్లి రామానుజాచార్యులు- అయోధ్య కాండ 5
- గార్గేయ పుర సుబ్బారావు శాస్త్రి -శ్రీ కృష్ణ లీలా తరంగిణి గీత గోవిందం
- కామసముద్రం అప్పలాచార్యులు- అష్టభాషాకవి త విలాసిని.
- బోరవెల్లి శేషాచార్యులు - యుద్ధకాండ మూడు ఆశ్వాసాల
- కిరీటి వెంకటాచార్యులు- అలంకార కౌస్తుభం బావ శతకం కళ్యాణపురం జనం దశావతార స్తోత్రం శృంగారాల హార హాయగ్రీవ దండకం
- హాయ్ గ్రీవ చార్యులు -చంద్రిక
- తిరుపతి వెంకట కవులు -విద్య ముగ్గురా ముద్రాక్షరశాల
- ఆదిపూడి ప్రభాకర్ రావు -కంద రామాయణం భారత దృశ్య ప్రబంధ రచన

మొదలైన రచనలు సాహిత్యవేత్తలు కవులు పండితులు ఎంతోమంది గద్వాల సంస్థానం లో ఉన్నటువంటి కవి సమ్మేళకు, పాండిత్య పోటీలను నిర్వహించేవారు. గొప్ప పాండిత్యం గల వ్యక్తులకు అపారమైన

ధనరాశులు సమర్పించి స్వయంగా గద్వాల ఆ స్థానంలో సన్మాన సత్కారాలు చేయడం ఆనవాయితీగా ఉండేది.

## పాగ పుల్లారెడ్డి

ప్రముఖ నిజాం వ్యతిరేక ఉద్యమకారుడు రాజకీయ నాయకుడైన పాగ పుల్లారెడ్డి గారు 1919 మే నెల 10 న జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలం, జల్లాపురం గ్రామంలో జన్మించారు. చిన్న వయసులోనే తల్లిదండ్రులు మరణించగా గద్వాల సంస్థాన మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ సహాయంతో విద్యాభ్యాసం చేశారు. 1968లో గద్వాల పురపాలక సంఘం చైర్మన్ గా 1972లో గద్వాల నుంచి శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు. 1984-87 వరకు గద్వాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పనిచేశారు.

రెడ్డిగారు కళా రంగానికి ఎంతో ప్రోత్సాహం ఇచ్చి కళారంగ పోషకులుగా కీర్తి గడించారు గద్వాల పట్టణంలో లలిత అభివృద్ధి సంఘం ఏర్పాటు చేయడమే కాకుండా బాల భవన్ లాంటి సంస్థల అభివృద్ధికి పాటుపడ్డారు ప్రతి నెల సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు నిర్విఘ్నంగా నిర్వహించేవారు.

హైదరాబాద్ ఆంధ్ర రాష్ట్ర విలీనం సమయంలో కొత్త రాష్ట్రానికి ఆంధ్రప్రదేశ్ అనే పేరును మొదట సూచించినది పాగ పుల్లారెడ్డి గారు ప్రతిపాదనను బూర్గుల రామకృష్ణారావు గారు బలపరిచారు సంఘ సంస్కరణ అభిలాషి ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు జీవితమంతా ప్రజాసేవకే అంకితం చేసిన ప్రజాసేవకుడు పాగా పుల్ల రెడ్డి గారు 2010 అక్టోబర్ 25న పరమపదించారు.

# 9.సామాజిక - సాంఘిక పరిస్థితులు

## గద్వాల సంస్థానం

గద్వాల్ సంస్థానం నాటి సామాజిక ,సాంఘిక ,పరిస్థితులు ప్రధానంగా ఈ సామాజిక మినహాయింపునకు పేదరికం తో పాటు ఇతర సాంఘిక నిర్మితి లకు కూడా ప్రారంభమయ్యాయి అవి

1. కుల
2. మతం
3. తెగ
4. లింగ భేదం
5. ప్రాంతీయ బేదం
6. వైకల్యం

   ఒక వ్యక్తి తన శక్తియుక్తులను సమర్థవంతంగా వినియోగించుకోవడానికి సామాజికంగా అభివృద్ధి చెందేందుకు కొన్ని హక్కులను కల్పించారు. అయితే సామాజిక పరిస్థితులు లేదా సాంఘిక నిర్మితుల కారణంగా ఈ హక్కులను పొందలేని స్థితిలో ఉన్న వ్యక్తి సమాజం మినహాయించినవారు లేదా నెట్టివేసినవారు గా పేర్కొంటారు. సంస్థానాధీశులు ప్రధానంగా సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక నేపథ్యంలో సమాన మానవ హక్కులు కలిగినటువంటి తొలి పాలకులుగా మనం చెప్పుకోవచ్చు. నాటి సమాజంలో మహిళ వ్యవస్థ బాల్యవివాహాలు, వరకట్నం వంటివి సమాజంలో ఇలా మరెన్నో ఉన్నప్పటికీ గద్వాల సంస్థానం లో చాలా వరకు నల్ల సోమభూపాలుడి అనంతరం అత్యధికంగా మహిళ పాలకులు గద్వాల సంస్థానాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి దిశలో నడిపించారు .

అదేవిధంగా కులం, మతం, వర్గం ,ప్రాంతం బెదం లేకుండా సామాజిక ఏకీకృత వ్యవస్థను తీసుకురావడంలో గద్వాల సంస్థానాధీశులు పూర్తిస్థాయిలో అనేక చర్యలు చేపట్టారు. వాటిలో స్థానిక దేవతామూర్తులను పూజిస్తూ స్థానికంగా ఉన్నటువంటి ప్రజల యొక్క కట్టుబాట్లను, ఆచారాలను వ్యవహారాలను సమిష్టి ఏకీకృత దృష్టి తో చూస్తూ పాలన చేయడం జరిగింది.

# 10.Art and architecture

## వాస్తు శిల్ప కల- నిర్మాణాలు

జోగులాంబ గద్వాల జిల్లా భౌగోళికంగా ఎన్నో ప్రత్యేకతలతో విరాజిల్లుతున్నది పేరొందిన పుణ్యక్షేత్రాలకు అనేక చారిత్రక కోటలకు నిలయంగా ఈ జిల్లా గద్వాల ,బోరవెల్లి ,ప్రొద్దుటూరు అలంపూరు మొదలైనవి సంస్థాన పాలనలో విలసిల్లిన నెల ఇది.

**గద్వాల కోట:-**గద్వాల సంస్థానాధీశుడు అయిన పెద్ద సోమ భూపాలుడు క్రీస్తుశకం 1663 నుండి 1712 మధ్యలో పరిపాలించడం జరిగింది. ఈ మధ్య కాలంలోనే గద్వాల కోట ను నిర్మించడం జరిగింది. ప్రస్తుతం గద్వాలకోట లో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఆలయం ,రామాలయం ,లక్ష్మీ దేవి ఆలయం తో పాటుగా "మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ" డిగ్రీ మరియు పిజీ కళాశాల ఉన్నాయి. చక్కని శిల్ప నిర్మాణంతో ఈ ఆలయలు చూపరులను ఆకట్టుకుంటుంది.శిధిలావస్థలో ఉన్న కోట బురుజుల మధ్య ఈ చారిత్రక ఆలయం పట్టణంలో వివిధ ఆలయాలను చూడవచ్చు.




**Gadwal samsthanam Inscription**

# Gadwal Samsthanam







## గద్వాల పట్టణ ఆలయాలు ప్రముఖ కట్టడాలు:-


జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం అం గద్వాల పట్టణంలో కోట లోపల శ్రీ చెన్నకేశవ ఆలయం రామాలయం, అన్నపూర్ణ, అయ్యప్ప ఆలయం, గంజి పేట, శ్రీ వెంకటేశ్వర ఆలయం, గుంటి చెన్నకేశవాలయం, కృష్ణా నది దారి లోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం ప్రాచీన కట్టడాలు అయినా  భవంతులను చూడవచ్చు. కృష్ణారెడ్డి బంగ్లా, చుక్కమ్మ భావి, లింగమ్మభావి  నేడు ఆధునికతను సంతరించుకుని వినియోగంలోకి వచ్చినవి. సంఘాల గ్రామ చెరువు అనుకొని పార్కును ఏర్పాటు చేశారు చెరువులో పిల్లల కోసమై బోటింగ్ కూడా ఏర్పాటు చేశారు గద్వాల రాయచూరు ప్రధాన రహదారిలో ఈ పార్కు ఉంది. నది అగ్రహారం లో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, దత్తాత్రేయ స్వామి ఆలయం, రామాలయం, శివాలయం ప్రసిద్ధిచెందినది. ప్రతి

సంవత్సరం ఏకాదశి శివరాత్రి తదితర పర్వదినాలలో వేలాది గా భక్తులు తాము మొక్కులు తీర్చుకోవడానికి వస్తుంటారు.

- **చుక్కమ్మ భావి :-**



- **లింగమ్మభావి:**



- **శ్రీ చెన్నకేశవ ఆలయం** :- గద్వాల సంస్థానాధీశుల కులదైవమైన చెన్నకేశ్వర స్వామి పేరిట గద్వాల కోట లోని ప్రధాన భాగంలో చెన్నకేశ్వర ఆలయాన్ని నిర్మించడం జరిగింది. ఈ నిర్మాణం అప్పటి శిల్పాలు మరియు చిత్రలేఖనానికి కళాపోషణ కు ప్రధాన నిదర్శనంగా కనిపిస్తాయి. ఈ ఆలయం పరిధిలో అనేక యజ్ఞ యాగాలు హోమాలు వంటి పూజా కార్యక్రమాలు నిత్యం జరిగేవి. ఇప్పటికీ ఈ చెన్నకేశ్వర ఆలయం మనకు చారిత్రకుసాక్ష్యంగా ఉంది.
- ఒక జానపద కథ
- గద్వాల సంస్థానాధీశుడు నల్ల సోమభూపాలుడు గద్వాల కోట నిర్మించడానికి ప్రయత్నించగా కోట గోడలు నిలవకపోవడం కూలిపోవడం జరిగేది. దీని గాను నల్ల సోమనాద్రి స్థానికంగా ఉన్నటువంటి కేశవుడు అనే బ్రాహ్మణోత్తముని బలి ఇవ్వడం ద్వారా గద్వాల కోట నిర్మాణం పూర్తయింది. అందుకుగాను ఆయన పేరిట కేశవ్ ఆలయాన్ని నిర్మించారు.









గద్వాల సంస్థానాధీశులు నిర్మించినటువంటి చెన్నకేశ్వర ఆలయ శాసనం.

- **బీచుపల్లి ఆలయం :-**





- **సంఘాల గ్రామ చెరువు:-**



**నిజం కొండ కోట:-**బీచుపల్లి ఆంజనేయ స్వామి ఆలయానికి సమీపంలో కృష్ణానది మధ్య భాగంలో నిజం కొండ చూపరులను ఆకట్టుకుంటుంది దీన్ని నిజం నవాబుల కాలంలో నిర్మించారు. ఈ కోట లో ఆంజనేయ స్వామి గుడి, మసీదు ఒక బావి చూడవచ్చు దీన్ని బట్టి ఆనాటి మిశ్రమ సంస్కృతి మనకు కళ్ళముందు కనిపిస్తాయి. కృష్ణానది నిండుగా పాడుతున్నప్పుడు ఈ కొండ చూడముచ్చటగా ఉంటుంది నిజం కొండ కోట నిర్మించింది గద్వాల సంస్థానాధీశులు.



**అలంపూర్ జోగులాంబ దేవస్థానం:-** మనదేశ వ్యాప్తంగా మొత్తంగా 18 శక్తి పీఠాలు కొలువై ఉండగా అందులో శిఖరాయమానంగా ఇలా కాయ మానంగా అలంపూర్ 5వ శక్తి పీఠం పరిఢవిల్లుతుంది.ఇది మహోత్కృష్టమైన శక్తిపీఠం గానే కాకుండా విలక్షణమైన హరిహర క్షేత్రంగా కూడా అరుదైన ప్రశస్తి కలదు.ఇక్కడ శ్రీ కృష్ణ దేవరాయలు ఏలుబడిలో నిర్మించబడిన శ్రీ యోగానంద లక్ష్మి నరసింహస్వామి కోవెల శ్రీ సూర్యనారాయణ స్వామి కోవెల తోపాటు నవగ్రహ ఆలయాలు కూడలి సంగమేశ్వర స్వామి దేవాలయం శ్రీ కంచి కామాక్షి అమ్మవారి ఆలయం పాపనాశ నీ తీర్థములను భక్త వనరులు నేత్రపర్వంగా దర్శించుకోవచ్చు.






## 11.గద్వాలసంస్థానంలోని విద్యాభివృద్ధి - మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల -ప్రస్థానం



కృష్ణ, తుంగభద్ర మధ్య ఉన్న గద్వాల ప్రాంతంలో నివసిస్తూ సామాజికంగా ఆర్థికంగా వెనకబడిన వర్గాలకు ఉన్నత విద్యను అందించడం కోసం ఎంతోమంది కృషి చేయడం జరిగింది. 1955 తర్వాతి ఈ కాలంలో నడిగడ్డ ప్రాంతానికి చెందిన ప్రజలు ఉన్నతవిద్య చదువుకోవాలంటే గద్వాలలో కేవలం హైస్కూల్ విద్య వరకు మాత్రమే అందుబాటులో ఉండేది. ఉన్నత విద్యకై సుదూర ప్రాంతాలైన కర్నూలు, రాయచూరు, హైదరాబాదు నగరాలకు వెళ్ళవలసి వచ్చేది.


అందుకు స్థానిక సంస్థానాధీశులయిన రాధాకృష్ణ రాంభూపాల్ అప్పటి నిజాం కాలేజీలో లెక్చరర్ గా ఉన్న వి.ఎస్.రమాదేవి, స్వతంత్ర సమరయోధులు అయిన పాగ పుల్లారెడ్డి, డీ.కే. సత్య రెడ్డి కమిటీగా ఏర్పడి పియుసి, డిగ్రీ కళాశాల సాధన కోసం కొనుక్కోవడం జరిగింది. ఈ సమయంలో విశాల స్థాపనకు ప్రధాన సమస్య అయినా భవన సౌకర్యం కొరకు రాజా కృష్ణ రాంభూపాల్ గారిని సలహా కోరగా ఆయన తన నడిగడ్డ ప్రాంతంలోని నివాస భవనం సముదాయాన్ని ఇవ్వడానికి అంగీకరించడమే కాకుండా ఉస్మానియా విశ్వవిద్యాలయం వారితో సంప్రదింపులు జరిపారు. నడిగడ్డ ప్రాంతంలో అప్పటి హై స్కూల్ హెడ్మాస్టర్ అయిన సూరి రెడ్డి కళాశాల ప్రధాన ఉపాధ్యాయునిగా, అప్పటి ఆర్ టి ఓ జి.నారాయణ రావుతో కలిసి

ఉస్మానియా యూనివర్సిటీ వారితో అధికారిక ఉత్తర్వులు ప్రత్యుత్తరాలు జరపడం జరిగింది. దీనితో కళాశాల ఏర్పాటు ఓ కొలిక్కి వచ్చింది.

1959-60 సంవత్సరానికిగాను ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి కళాశాల భవనం పరిశీలన కోసం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ అయిన ప్రొఫెసర్ అబ్దుల్ ఖాదర్ నేతృత్వంలో ఒక కమిటీ గద్వాల లోని రాజా వారి భవనాన్ని సందర్శించి కళాశాల నిర్వహణకు అనుకూల ప్రదేశంగా తీర్మానించడం తో అప్పటి ఆర్డీవో టి నారాయణ రావు కళాశాల ఏర్పాటు పై ప్రభుత్వానికి సిఫారసు చేయడం జరిగింది. ఆ తరువాత ఉస్మానియా విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ సుదర్శనం గారికి గద్వాలలో కాలేజీ ఏర్పాటుకు సంబంధించిన అధికారాలను ఇస్తూ విశ్వ విద్యాలయం వారు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. సుదర్శనం ఐ.సూర్య నారాయణ ను అధికారికంగా గద్వాల కళాశాలలకు మొదటి ప్రిన్సిపాల్ గా నియమించి ఐదుగురితో కళాశాల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. కార్యదర్శులుగా పాగ పుల్లారెడ్డి, డీ.కే.సత్య రెడ్డి కోశాధికారిగా గట్టు నరసింహం ఉన్నారు. ఇదిలా ఉండగా నూతన కళాశాల నిర్వహణకు ఆర్థిక ఇబ్బందులు రాగా అప్పటి రామకృష్ణ రాంభూపాల్ గారు ఉదారంగా భవన సముదాయానికి ఇవ్వడమే కాకుండా కళాశాలల నిర్వహణ కోసం తన తల్లి గారి పేరు మీదుగా 25000/- రూపాయలను విరాళంగా ఇవ్వడం జరిగింది. దీనితో కళాశాల భవనానికి " మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ" అని పేరు పెట్టడం జరిగింది. బోధన సిబ్బంది కోసం హైదరాబాదు న్యూ సైన్స్ కాలేజీలో కురుగంటి సీతారామయ్య, పుట్టపర్తి శ్రీనివాసాచార్యులు మరికొందరు కమిటీగా ఏర్పడి సిబ్బందికి ఇంటర్వ్యూ నిర్వహించి పూర్తిస్థాయిలో 1960 పియుసి తరగతులను ప్రారంభించడం జరిగింది. 1960 నుంచి కళాశాల తొలి సెక్రెటరీ పాగ పుల్లారెడ్డి, తర్వాత 1961 నుంచి 25 వరకు డి.కే.సత్యారెడ్డి కార్యదర్శిగా వ్యవహరించారు. 1965 లో కళాశాలలు ప్రభుత్వ యాజమాన్యంలో విలీనం చేయడం జరిగింది. కాలేజీ మొదట పియుసి తో మొదలైన డిగ్రీ సైన్స్ గ్రూపులను, డీఎస్సీ సైన్స్ మ్యాథ్స్ గ్రూపులను, కొంతకాలానికి బిఏ, బీకాం గ్రూపులను ప్రవేశపెట్టడం జరిగింది. తొలుత విద్యార్థి సంఘాల నాయకులకు విశేష ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. కళాశాల అభివృద్ధి కోసం, సలహామండలిలోను వీరిని చేర్చుకొని వీరి సేవలను ఉపయోగించడం జరిగింది.

1969 పియుసి డిగ్రీ కళాశాలలు కలిసి ఉండేవి. కానీ 1969లో puc కి బదులుగా ఇంటర్మీడియట్ తరగతులు, డిగ్రీ తరగతులు రెండు చెప్పేవారు. కానీ 1996 నుండి ఇంటర్మీడియట్ తరగతులను, డిగ్రీ తరగతులను విభజించడం జరిగింది. 1966 తర్వాత ఇంటర్మీడియట్ తరగతులకు ప్రత్యేక భవనాన్ని ఏర్పాటు చేయడం జరిగింది

1964లో అప్పటి ఆర్థికమంత్రి మర్రి చెన్నా రెడ్డి సమక్షంలో " మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ" ప్రభుత్వ డిగ్రీ కళాశాల గా మారింది. ఉమ్మడి పాలమూరు జిల్లా లోని మొట్టమొదటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇది కళాశాలలో 1960 నుంచి ఇప్పటివరకు 29 మంది కళాశాల ప్రిన్సిపాల్ గా పని చేశారు.మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థాపించి 50 సంవత్సరాల అయిన సందర్భంగా తేదీ .5.05.2012 నుండి . 06.05.2012 వరకు స్వర్ణోత్సవాలు జరిగాయి.




ఎం.ఎ.ఎల్.డి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గద్వాల.
పాలమూరు విశ్వవిద్యాలయం అనుబంధము
జోగులాంబ గద్వాల జిల్లా - 509125
న్యాక్ గుర్తింపు 'బి' గ్రేడ్
తెలంగాణ రాష్ట్రము.

# ముగింపు

విద్వగద్వాల విద్వత్ గద్వాల అని పేరు గాంచిన గద్వాల సంస్థానం నిజాం పరిపాలన కాలంలో వెలసిన సంస్థానాలలో గద్వాల సంస్థానం ఆనాటి సంస్థానాలఅన్నింటిలో కూడా గద్వాల సంస్థానం రాజకీయ ,ఆర్థిక, పరిపాలన అంశం పరంగా ,సాహిత్య అంశాల పరంగా ,కట్టడాల పరంగా అనేక రకాల విషయాల్లో విభిన్నంగా ఉండి.

గద్వాల సంస్థానం పాలకులు చేపట్టి ద్వారా స్థానికంగా ఉన్నటువంటి ప్రజలను సుభిక్షంగా మతసామరస్యం గా పాలన చేయడం జరిగింది.నాటి సమాజంలో ఉన్నటువంటి కళలను ,సంప్రదాయ వృత్తిలను పోషిస్తూ పేరుప్రఖ్యాతులను పొందింది. ప్రధానంగా వీరు నెలకొల్పిన విద్యా సంస్థల ద్వారా ప్రాంతీయంగా కొన్నివేల మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడంతోపాటు ప్రభుత్వ ఉద్యోగాలు పొందడం జరుగుతున్నాయి.ఏ విధమైన సంస్థానంగా భాసిల్లింది ఇలా అనేక రకాల విషయాలకు నెలవైన ఈ సంస్థానం పై విస్తృతంగా పరిశోధనలు జరిపితే నూతనమైన మరెన్నో విషయాలను మనం తెలుసుకునే అవకాశం ఉంటుంది

# ఉపయుక్త గ్రంథాలు


1. తెలంగాణ చరిత్ర సంస్కృతి- తెలుగు అకాడమీ
2. ఆంధ్రుల సాంఘిక చరిత్ర -సురవరం ప్రతాపరెడ్డి
3. జోగులాంబ గద్వాల్ జిల్లా సమగ్ర సరు- తెలంగాణ సారస్వత పరిషత్తు
4. ముంగిలి తెలంగాణ ప్రాచీన సాహిత్య చరిత్ర- సుంకిరెడ్డి నారాయణరెడ్డి
5. తెలంగాణ చరిత్ర సంస్కృతి( వ్యాస సంకలనం) -పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం
6. తెలుగు సాహిత్య సమీక్ష- Dr.G.నాగయ్య
7. హైందవ ధర్మ వీరులు -సురవరం ప్రతాపరెడ్డి
8. ద్వాల సంస్థానం -డాక్టర్ S.J.సంపత్ కుమార్


PRINCIPAL
M.A.L.D. Govt. Arts & Science College
GADWAL - 509 125

# *Thank You*